


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 42 | బుధవారం 24 - 9 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 42 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 24 WEDNESDAY SEPTEMBER 2025 PAGES : 8 Rs :2-00

### 9,600 స్కూళ్లలో తరగతికో టీచర్..

## దేశంలోనే ఇది రికార్డ్: మంత్రి నారా లోకేశ్

- దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద సంఖ్యలో అమలు కాలేదన్న మంత్రి
- విద్యార్థుల్లో నైతిక విలువల పెంపునకు చాగంటి కోటేశ్వరరావు సలహాదారుగా నియామకం
- ప్రభుత్వం నుంచి చాగంటి ఒక్క రూపాయి కూడా తీసుకోవడం లేదన్న లోకేశ్
- ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ అంశం కోర్టు పరిధిలో ఉందని వెల్లడి
- ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని స్పష్టీకరణ




అమరావతి :రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 9,600 ప్రాథమిక పాఠశాలల్లో 'తరగతికి ఒక ఉపాధ్యాయుడు' విధానాన్ని అమలు చేశామని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద సంఖ్యలో ఈ ఘనత సాధించలేదని ఆయన స్పష్టం చేశారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.గత ప్రభుత్వ హయాంలో జీవో 117 కారణంగా కేవలం 1200 పాఠశాలల్లో మాత్రమే తరగతికో టీచర్ అందుబాటులో ఉండేవారని లోకేశ్ గుర్తుచేశారు. అయితే, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సంఖ్యను 9,600కు పెంచిందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా శాస్త్రం )లో విద్యార్థులు గ్యారెంటీగా నైపుణ్యం సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

**నైతిక విలువల కోసం చాగంటి సేవలు**

విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును సలహాదారుగా నియమించినట్లు మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఈ సందర్భంగా చాగంటి నిస్వార్థ సేవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. "చాగంటి గారు ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోవడం లేదు. కనీసం ఫోన్ గానీ, వాటర్ బాటిల్ గానీ స్వీకరించడం లేదు. ఆయన రూపొందించిన అద్భుతమైన పుస్తకాలను ప్రింట్ చేసి విద్యార్థులకు అందిస్తున్నాం" అని లోకేశ్ ప్రశంసించారు.ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ కమిటీచట్టం-2019కి సంబంధించిన అంశం ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉందని మంత్రి తెలిపారు. ఇక, ప్రైవేట్ పాఠశాలల్లో ఎస్సీ, బీసీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎక్కడైనా సమాచారం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అలాంటి చర్యలను ఉపేక్షించబోమని కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జాతీయ విద్యా ప్రమాణాల సర్వే (న్యాస్) నివేదికను తీవ్రంగా పరిగణిస్తున్నామని, ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని లోకేశ్ పునరుద్ఘాటించారు.

### 'అది మీకూ వర్తిస్తుంది అధ్యక్షా!'

## సభలో నవ్వులు పూయించిన సీఎం చంద్రబాబు



అమరావతి: వైద్యారోగ్యశాఖపై చర్చకు సమాధానం ఇచ్చిన సందర్భంగా సీఎం చంద్రబాబు అసెంబ్లీలో నవ్వులు పూయించారు. "మనిషి సగటు వయసు 120 ఏళ్లు..కానీ, 40 ఏళ్లలో 120 ఏళ్లకు తినాల్సిన ఆహారాన్ని తినేస్తున్నాం. అది మీక్కూడా వర్తిస్తుంది అధ్యక్షా.." అంటూ ఉపసభాపతి రఘురామకృష్ణను ఉద్దేశించి చంద్రబాబు నవ్వుతూ వ్యాఖ్యానించారు. దీంతో ఎమ్మెల్యేలతో పాటు ఉపసభాపతి సైతం నవ్వులు చిందించారు. అనంతరం చంద్రబాబు ప్రజారోగ్యంపై కీలక ప్రసంగం చేశారు. 'ఆహారమే ఔషధం.. వంటశాలే ఫార్మసీ' అనేది ప్రతిఒక్కరూ పాటించాని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అనారోగ్య కారణాలతో ప్రధాని మోదీ, తాను ఎప్పుడూ సెలవు తీసుకోలేదన్నారు. కావాల్సిన దానికంటే ఎక్కువ తినేయడం వల్లే అనారోగ్యాలు వస్తున్నాయన్నారు."ప్రతి ఒక్కరూ జీవన విధానం మార్చుకోవాలి. పంచదార, ఉప్పు, వంట నూనెలను వీలైనంత వరకు తగ్గించుకోవాలి. ప్రశాంతంగా జీవించడం 8గంటలు నిద్రపోవడం అందరికీ తప్పనిసరి. ఆస్పత్రుల్లో చికిత్సకంటే రూమ్‌ల ధరలు ఎక్కువగా పెరిగిపోయాయి. ప్రతి ఒక్కరి ఆరోగ్య డేటా ప్రభుత్వం వద్ద ఉండేలా చర్యలు చేపడుతున్నాం. రెండో బిడ్డని వద్దనుకొనేవారు క్రమంగా పెరుగుతున్నారు. ప్రతి ఒక్కరికీ 41 రకాల వైద్య పరీక్షలు చేయించి హెల్త్ రికార్డు నమోదు చేస్తాం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ రూ.2.5లక్షల ఆరోగ్యబీమా కల్పిస్తున్నాం" అని సీఎం తెలిపారు.సభలో సీఎం ప్రసంగం అనంతరం ఉపసభాపతి రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ.. భగవంతుడు ఇచ్చిన 120 ఏళ్ల ఆయుర్ధాయం దిశగా ఆరోగ్యాంధ్రప్రదేశ్ తప్పకుండా ముందుకెళ్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. "నాకు ఇచ్చిన సూచనల్ని కూడా తప్పకుండా పాటిస్తా. కాకపోతే కొంచెం ఆలస్యంగా చెప్పారు. మా అచ్చెన్నాయుడు గారు, నేను పాటిస్తాం" అని సరదాగా అన్నారు.

**ఎన్ని పనులున్నా.. వ్యాయామం ఆపొద్దు: సీఎం**

అనంతరం మరోసారి సీఎం మాట్లాడుతూ..'కొందరు ఫిజికల్‌గా కనబడరు. కానీ, ఆరోగ్య సమస్యలుంటాయి. నేను 1997లో పోలీసులను చూసి ఎవరికైనా పొట్ట ఉంటే వెంటనే వెళ్లి వ్యాయామం చేయాలి.. ఇంకోసారి ఇలా కనిపిస్తే వదిలిపెట్టనని చెప్పేవాణ్ని. చాలా మంది వైద్యులూ పేషెంట్లే. వారికి ఉండే నాలెడ్జ్‌ని వేరేవాళ్లకు షేర్ చేస్తారు తప్ప ఆచరించని వారు ఉంటారు. ఎమ్మెల్యేలు ముందు ప్రాక్టీస్ చేయండి. పోషకాహారం మితంగా తినండి. ఎక్కువ రోజులు ఆనందంగా ఉండండి. బతికినంత కాలం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలనేదే నా కోరిక. ఇంటికి వెళ్లి ఆనందంగా నిద్రపోండి. ఉదయం ఎన్ని పనులు ఉన్నా.. 45 నిమిషాలు లేదా గంట పాటు యోగా, వ్యాయామమైనా చేయండి. హార్డ్ వర్క్‌వద్దు. స్మార్ట్ వర్క్ చేయండి. ఇప్పుడంతా వర్చువల్. చేసే పని పాజిటివ్‌గా చేయండి" అని సూచించారు. అనంతరం ఉపసభాపతి సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.


## చీకటి జీవోల సంస్కృతి మా ప్రభుత్వానికి లేదు: హోంమంత్రి అనిత



అమరావతి: ఉద్యోగులు, ఉపాధ్యాయులు సహా అంగన్వాడీలు, ఆశావర్కర్లు తదితరులపై గత వైకాపా ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులను త్వరగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని హోంమంత్రి అనిత అన్నారు.పోలీసు, లా డిపార్టుమెంట్‌తో సమన్వయం చేసుకుంటూ కేసుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.సీపీఎస్ రద్దు కోరుతూ టీచర్లు ఆందోళనకు దిగితే 149 కేసులు పెట్టారని.. ఇప్పటి వరకు 80 శాతం కేసులను ఎత్తివేశామన్నారు. మిగిలినవాటినీ త్వరలో తొలగిస్తామన్నారు. 2019-24 మధ్య కాలంలో తప్పుడు క్రిమినల్ కేసుల పరిష్కారంపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాల్లో జనసేన ఎమ్మెల్సీ నాగబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.గత ప్రభుత్వం చాలా మందిపై అక్రమ కేసులు పెట్టిందని మంత్రి అన్నారు. అమరావతి రైతులు రాజధానిని కోరుకుంటే వందలాది మందిపై కేసులు పెట్టారన్నారు. గత ప్రభుత్వం తనపైనా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడితే కడప కోర్టుకు హాజరైనట్లు తెలిపారు. చీకటి జీవోలు తెచ్చే సంస్కృతి కూటమి ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. రికార్డులు, లా ప్రకారం కేసుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు.

### ఆవ భూముల కుంభకోణం..

## విజిలెన్స్ విచారణ ప్రకారం చర్యలు: మంత్రి పార్థసారథి



అమరావతి: ఆవ భూముల కుంభకోణంపై విజిలెన్స్ విచారణ ప్రకారం చర్యలు తీసుకుంటామని ఏపీ గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్ల నిర్మాణంపై శాసనసభ ప్రశ్నోత్తరాల్లో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు. చాలా చోట్ల గత ప్రభుత్వం సెంటు భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించిన స్థలాలు ఖాళీగా ఉన్నాయని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సభ దృష్టికి తీసుకొచ్చారు. సభ్యులు లేవనెత్తిన అంశాలపై మంత్రి పార్థసారథి సమాధానమిచ్చారు.అర్బన్ ప్రాంతాల్లోని ప్రజలకు గ్రామీణ ప్రాంతాల్లో స్థలాలు కేటాయించడంతో కొన్ని అభ్యంతరాలు వచ్చాయని మంత్రి చెప్పారు. గతంలో తెదేపా ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లను వైకాపా ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తిచేయకుండా బిల్లులను నిలిపివేసిందని.. రూ.900 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. కొత్తగా ఇల్లు నిర్మించుకునేవారికి యూనిట్ ధర పెంచే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. జగనన్న కాలనీల ఇళ్ల కోసం చేపట్టిన భూసేకరణలో అక్రమాలు జరిగాయని చెప్పారు. వైకాపా ప్రభుత్వంలో కేటాయించిన ఇళ్లను ఆపకుండా నిర్మాణం పూర్తిచేసేందుకు తోడ్పాటు అందిస్తున్నామన్నారు.

**కనిగిరి, గిద్దలూరు ఆస్పత్రుల్లో సిబ్బంది నియామకాలు చేపడతాం: మంత్రి సత్యకుమార్**


మరోవైపు వైద్యారోగ్యశాఖపై వచ్చిన ప్రశ్నలకు ఆ శాఖ మంత్రి సత్యకుమార్ సమాధానమిచ్చారు. మార్కాపురంలో ఆసుపత్రి, వైద్యకళాశాల నిర్మాణం కోసం వైకాపా హయాంలో రూ.47 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు. పీపీపీ విధానంలో వైద్యకళాశాలల నిర్మాణం చేయాలని నిర్ణయించామన్నారు. 640 పడకల ఆస్పత్రిని నిర్మిస్తున్నామని తెలిపారు. గిద్దలూరు, కనిగిరి, కోవూరు నియోజకవర్గ ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బంది నియామకాలు చేపడతామన్నారు. ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. కనిగిరి ఆస్పత్రిని ఆధునీకరించేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డికి మంత్రి అభినందలు తెలిపారు.

## తిరుమల శ్రీవారికి విలువైన కానుక సమర్పించిన తెలంగాణ ఎంపీ



అమరావతి : కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారికి తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మంగళవారం నాడు భారీ విరాళం సమర్పించారు. సుమారు రూ.60 లక్షల విలువైన అత్యంత అపురూపమైన స్వర్ణాభరణాన్ని ఆయన స్వామివారికి కానుకగా అందించారు.ఈ విషయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి 535 గ్రాముల బరువున్న "అష్టలక్ష్మీ చంద్రవంక కంఠి" అనే స్వర్ణ కంఠాభరణాన్ని శ్రీవారికి సమర్పించినట్లు ఆయన తెలిపారు.తిరుమలలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఒక కార్యక్రమంలో, టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి తాము ఈ విరాళాన్ని స్వీకరించినట్లు ఛైర్మన్ పేర్కొన్నారు.

## ప్రజాధనం.. మీ నేత విగ్రహాలకా?: సుప్రీంకోర్టు



చెన్నై: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే దివంగత నేత కరుణానిధి విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తప్పుపట్టింది .%'మీ నేతలను కీర్తించేందుకు ప్రజాధనాన్ని ఎలా వినియోగిస్తారు" అని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ప్రభుత్వం తన పిటిషన్‌ను ఉప సంహరించుకొని, ఈ వ్యవహారంపై మద్రాస్ హైకోర్టునే ఆశ్రయించాలని సూచించి ంది. తిరునెల్వేలి జిల్లాలోని వల్లియూర్ వెజిటేబుల్ మార్కెట్ ప్రవేశద్వారం వద్ద కరుణా నిధి కాంస్య విగ్రహం ఏర్పాటుచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోరింది. ఆ పిటిషన్‌పై అసహనం వ్యక్తంచేసిన అత్యున్నత న్యాయ స్థానం .. గతంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాల ఏర్పాటుకు అనుమతిస్తూ రాష్ట్రప్రభు త్వం ఉత్తర్వులు ఇవ్వలేదని హైకోర్టు అప్పుడు స్పష్టంచేసింది. ఇలాంటి ఏర్పాట్ల వల్ల ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడతారని అనుమతి నిరాకరించింది.విగ్రహాల ఏర్పాటుకు ఎలాంటి అనుమతి ఇవ్వకూడదంటూ గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని గుర్తుచేసింది. ఆ నేపథ్యంలో ప్రభుత్వాలు అనుమతి ఇవ్వడం సాధ్యంకాదని తేల్చిచెప్పింది. తమిళనాడు రాజకీయాలపై కరుణానిధి చెరగని ముద్ర వేశారు. దశాబ్దాల పాటు డీఎంకే పార్టీని నడిపిన ఆయన.. ఐదుసార్లు ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. తమిళం మాట్లాడే ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు.

## కార్గో నౌక నుంచి సముద్రంలో పడి.. భారతీయుడి గల్లంతు



న్యూఢిల్లీ : సముద్రంలో ప్రయాణిస్తున్న కార్గో నౌక నుంచి పడిపోయి ఓ భారతీయుడు గల్లంతైనట్లు తెలుస్తోంది. మాల్దీవులు సమీపంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.భారతీయ జెండాతో ఉన్న ఎంఎస్‌వీ దౌలా నౌక సోమవారం మాల్దీవుల సమీపంలో ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో ఆ నౌకలో పనిచేస్తున్న సిబ్బంది ఒకరు ప్రమాదవశాత్తూ సముద్రంలో పడిపోయారు. మాల్దీవుల జాతీయ రక్షణ దళానికి సమాచారం అందిన వెంటనే సిబ్బంది అక్కడికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించారు. గల్లంతైన వ్యక్తి కోసం కోస్ట్‌గార్డ్ అధికారులు గాలింపు చర్యలు ప్రారంభించారు.దాదాపు 8 గంటల నుంచి గాలిస్తున్నా.. ఆ వ్యక్తి ఆచూకీ తెలియలేదని అధికారులు పేర్కొన్నారు. పడిపోయిన వ్యక్తికి సంబంధించిన వివరాలు ఏమీ వెల్లడించలేదు. అతడు ఎలా పడిపోయాడనే విషయాన్ని కూడా తెలపలేదు. గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు.

# జిల్లాలోని ప్రతి పౌరుడి భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తాం: జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్

- -ఒంటరిగా సంచరిస్తున్న సరిగా మతిస్థిమితం లేని మహిళ ...
- -సమాచారం తెలుసుకుని వేగంగా స్పందించిన పోలీసు అధికారులు
- -సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా మహిళ వివరాలను తెలుసుకున్న పోలీసులు
- -వారి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పజెప్పిన పోలీసులు
- -కొల్లూరు పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్23 : సోమవారం రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో బాపట్ల జిల్లా కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈపూరు గ్రామంలో మానసిక సమస్యలతో బాధపడుతున్న ఒక మహిళ ఒంటరిగా తిరుగుతున్నట్లు గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే కొల్లూరు ఎస్ఐ జె. అమరవర్ధన్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి ఆ మహిళను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమెతో సానుకూలంగా మాట్లాడి వివరాలు అడగగా, తన పేరు అమీనా అని, తనది అచ్చంపేట ప్రాంతమని తెలిపింది. వెంటనే జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని దర్యాప్తు జరిపిన పోలీసులకు, ఆ మహిళను సుమారు 10 రోజుల క్రితం గుంటూరుకు చికిత్స కోసం తీసుకువచ్చిన సమయంలో కుటుంబ సభ్యుల నుంచి తప్పించుకుని తిరుగుతున్నదని తెలుసుకున్నారు. వెంటనే ఆమె కుటుంబ సభ్యులను సంప్రదించి ఆమె క్షేమంగా ఉన్నట్లు సమాచారం అందించారు. మహిళను భద్రత కోసం తెనాలి జేఎంజె సదరన్ హోమ్‌లో ఉంచి, తదుపరి ది.23.09.2025 ఆమె భర్త షేక్ షీలార్ కి అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పౌరుడి భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామని, ముఖ్యంగా మహిళలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వెంటనే స్పందించి వారిని రక్షించడం పోలీసుల ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నామన్నారు. మహిళకు భద్రత కల్పించడంలో చొరవ చూపిన కొల్లూరు పోలీసులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# కృష్ణానది కరకట్టలు యుద్ధ ప్రాతిపదికన బలోపేతం చేయాలి....



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్23 : కృష్ణానది కరకట్టలు యుద్ధ ప్రాతిపదికన అధికారులు బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. కొల్లూరు, భట్టిప్రోలు మండలాల పరిధిలో బలహీనంగా ఉన్న కృష్ణానది కరకట్టలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. దోనెపూడి చప్టా మీదుగా ఇప్పటికే వరద ప్రవాహం వస్తుందని తెలుసుకున్న కలెక్టర్ అక్కడికి చేరుకుని పరిశీలించారు. దోనెపూడి చప్టా మీదుగా ఎవరిని వెళ్లనివ్వకుండా పోలీసులను నియమించారు. పటిష్టమైన భద్రత కల్పించాలని ఆదేశించారు. అనంతరం దోనెపూడి ఫెర్రీ పాయింట్, కొల్లూరు లాక్ ల వద్ద ఫెర్రీ పాయింట్, వెల్లటూరు, వెల్లటూరు ఫెర్రీ పాయింట్, పెద్దపులివర్రు వద్ద కరకట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. బలహీనమైన ప్రాంతాలను ఆయన పరిశీలించారు. సహాయక చర్యలు తక్షణమే చేపట్టాలన్నారు. ఇసుక, కంకర గ్రావెల్ కలిపి కట్టను బలోపేతం చేయాలని కొల్లూరు ఈ డబ్ల్యు ఆర్ సి విజయరాజుకు సూచించారు. వెల్లటూరు ఫెర్రీ పాయింట్ వద్ద రెగ్యులేటర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కలెక్టర్లను అభ్యర్థించారు. వరద విపత్తు వస్తే సహాయక చర్యల కొరకు బోట్లు ప్రయాణించే దోనెపూడి ఫెర్రీ పాయింట్, వెల్లటూరు వద్ద ఫెర్రీ పాయింట్ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, భట్టిప్రోలు, కొల్లూరు, రేపల్లె మండలాల తహసిల్దార్ లు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు ఎం.శ్రీనివాసరావు, జల వనరులశాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

# బతుకమ్మ ఉత్సవాల్లో చల్లరేగిన వివాదం...



వీరులపాడు సెప్టెంబర్ 23: మండలం నరసింహారావుపాలెం గ్రామంలో దేవీ శరన్నవ రాత్రులను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా రెండు వర్గాల సోమవారం రాత్రి మధ్య వివాదం చోటుచేసుకుంది... గ్రామంలో బతుకమ్మ ఉత్సవాల నిర్వహణకు ఓ వర్గానికి చెందిన మహిళలు స్థానిక రామాలయంలో ఏర్పాట్లు చేసుకున్నారు...మరో వర్గానికి చెందిన వారు సైతం అక్కడే బతుకమ్మ ఆడేందుకు నిర్ణయించడంతో. . ఇరువర్గాల మధ్య వివాదం చోటుచేసుకుంది... విషయం తెలుసు కున్న ఏసీపీ బాలగంగాధర్ తిలక్ రెండు వర్గాలకు చెందిన వారిని నందిగామ ఏసీపీ కార్యాలయానికి పిలిచి, వివాదం లేకుండా ఉత్స వాలు నిర్వహించుకోవాలని సూచించారు.ఒక వర్గం ఇప్పటికే రామాలయంలో ఏర్పాట్లు చేసుకున్నందున, మరో వర్గం వారు అక్కడి నుంచి 150 మీటర్ల దూరంలో బతుకమ్మ ఉత్సవం నిర్వహించుకోవాలని సూచించారు...దీనికి అంగీకరించిన ఇరు వర్గాలు గ్రామానికి చేరుకున్నాయి. అనంతరం రెండో వర్గం మళ్లీ రామాలయంలోనే తాము బతుకమ్మ నిర్వహిస్తామని, అందుకు మంగళవారం ఉదయం ఏర్పాట్లు మొదలుపెట్టడంతోఎస్సై అనిల్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు అడ్డుకున్నారు. వివాదానికి తావు లేకుండా మరో చోట ఉత్సవం నిర్వహించుకోవాలని సూచించి నప్పటికీ ఆ వర్గం మహిళలు తాము అక్కడే నిర్వహిస్తామని పట్టుబట్టారు. దీనితో సంఘటన స్థలానికి చేరుకున్న ఏసిపి బాలగంగాధర్ తిలక్ ఇరు వర్గాల పెద్దలతో చర్చలు జరిపి ప్రశాంత వాతావరణంలో నవరాత్రులు నిర్వహించుకోవాలని సూచించారు.

# బ్రాహ్మణుల అభివృద్ధి సంక్షేమానికి పాటుపడతా

- దేశంలోనే మొదటిసారిగా మానిఫెస్టోలో బ్రాహ్మణుల సంక్షేమం
- వేదపండితులకు ఇచ్చే సంభావన రూ. 3 వేల నుంచి 6 వేలకు పెంపు
- ధూప దీప నైవేద్య పథకం కింద దేవాలయాలకు రూ. 10 వేలకు పెంచి చెల్లింపు
- రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కలపరుపు బుచ్చి రామ్ ప్రసాద్



గతంలో ఎన్నడూ లేని విధంగా బ్రాహ్మణుల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తామని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కలపరుపు బుచ్చి రామ్ ప్రసాద్ తెలిపారు. గొల్లపూడిలోని బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ లో మంగళవారం రాష్ట్ర దేవదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి సమక్షంలో చైర్మన్ గా కె. బుచ్చి రామ్ ప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ కె. బుచ్చి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ గతంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారని ఆలా నిర్వీర్యం చేసినా బ్రాహ్మణ కార్పొరేషన్ ను తిరిగి అన్ని పథకాలతో పునరుద్ధరిస్తాం. గతంలో ఎవరూ బ్రాహ్మణుల సంక్షేమాన్ని పట్టించుకున్నవారు లేరని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రాహ్మణుల సంక్షేమం కోసం దేశంలోనే మొదటిసారిగా బ్రాహ్మణుల సంక్షేమాన్ని మానిఫెస్టోలో పెట్టారని తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని అన్నారు. బ్రాహ్మణుల సంక్షేమం కోసం అంకిత భావంతో పనిచేస్తానన్నారు. దేవాలయాల్లో ఆగమ శాస్త్రం ప్రకారం కమిటీలు వేశామని అన్నారు. హిందువుల దేవాలయాలపై జరుగుతున్న దాడులపై కూడా కమిటీ వేయాలని చూస్తున్నామన్నారు. వెనుకబడిన తరగతుల కాలనీల్లో 1,000 హిందూ దేవాలయాలు కట్టించాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశించారని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీర్వదించబడిన బుచ్చి రామ్ ప్రసాద్ చైర్మన్ గా బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న బ్రహమణుల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేసేందుకు రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. బ్రాహ్మణుల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ కు దేవదాయ శాఖ కూడా తన సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం బ్రాహ్మణుల పట్ల ఎంతో చేయూతను అందిస్తున్నదని, దేవాలయాల పాలకవర్గంలో బ్రాహ్మణులకు డైరెక్టర్ లుగా అవకాశం కల్పించేందుకు నిబంధనలు కూడా మార్చామని తెలిపారు. వేద పండితుల ఆర్థిక ఇబ్బందులను గమనించి రాష్ట్ర ప్రభుత్వం రూ. 3 వేల నుంచి రూ. 6 వేలకు సంభావనను అందించామన్నారు. అర్చక వృత్తిలో ఉన్న బ్రాహ్మణులకు గౌరవ వేతనం రూ. 10 వేల నుండి 15 వేలకు పెంచి అందిస్తున్నాం. ధూప దీప నైవైద్యం క్రింద రూ. 5 వేల నుండి 10 వేల వరకూ దేవాలయాలకు అందిస్తున్నామం. ధూప దీప నైవైద్యం పథకం క్రింద గతంలో కన్నా క్రొత్తగా 380 ఆలయాలు నిర్మించేందుకు మంజూరు చేశామని తెలిపారు. దేవాలయాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చిత్త శుద్ధి ఉందన్నారు. దేవాలయాల అభివృద్ధికి నిర్వహణకు అవసరమైన నిధులు ఇంకా కావాలన్నా కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి తెలియజేశారు. చైర్మన్ ను అభినందించిన వారిలో శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు, ఏపి ఎన్ఆర్ఐ చైర్మన్ వేమూరి రవి, ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ ఎండి ఎం. చిన్నబాబు, సీఈవో నాగ సాయి, సీనియర్ మేనేజర్ హెచ్. ఆర్. ఎల్. శ్రీనివాస్, తదితర సిబ్బంది ఉన్నారు. జారీ చేసినవారు: సంచాలకులు, సమాచార పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్

# వైద్య శిబిరాలకు సహాయ సహకారాలు అందించిన వారికి ధన్యవాదాలు తెలియజేసిన జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్

**జగ్గయ్యపేట బీ**"ఆరోగ్యమే మహాభాగ్యం" అంటూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి, ఆనందంగా జీవించాలి, అనే ఉన్నత ఆశయంతో, విలువలతో కూడిన వైద్య సేవలు అందించుచున్న జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ గత నెలలో జగ్గయ్యపేట పట్టణంలో నిర్వహించిన ఉచిత మెగా సంచార వైద్య శిబిరాలలో కంటి వైద్య సేవలు పొందిన వారు 3993 మంది. వారిలో కంటి చూపులోపముండి కళ్ళజోడుల అవసరమైన 2742 మందికి గత వారం రోజుల నుండి అన్ని వార్డులలో ప్రజలను ప్రత్యేకంగా ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ద్వారా మరియు మైకులతో ప్రచారం నిర్వహించి ,ప్రతి ఒక్కరిని వైద్య శిబిరాలు నిర్వహించిన ప్రదేశములకు పిలిపించి 2742 మందికి కళ్ళజోడులు అందించటం జరిగింది. ఇంకా కళ్ళజోడు రానివారు ఎవరైనా ఉంటే మా ఫౌండేషన్ కోఆర్డినేటర్ మరియు వాలంటీర్లకు తెలియజేస్తే రాని వారందరకు కళ్ళజోడు అందచేయటానికి ఏర్పాట్లు చేస్తామని తెలియజేసినారు. కళ్ళజోడులు అందుకున్న ప్రతి ఒక్కరూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ! దశరథ జనార్ధనకి మా కృతజ్ఞతలు అంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే కంటి చూపు మందగించి శుక్లములు ఉన్న 726 మందికి ఆపరేషన్లు చేయించుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి వాహనముల పెట్టి విజయవాడ శంకర్ నేత్ర చికిత్సలయమునకు తరలించి ఇప్పటివరకు 150 మందికి ఆపరేషన్లు చేయించామని తెలియజేసినారు. ఆపరేషన్ లో చేయించుకున్న వారందరికీ 40 రోజుల తర్వాత మరల పరీక్షలు నిర్వహించి వారి దృష్టికి సరిపడా కొత్తగా కళ్ళజోడులు ఇవ్వటం జరుగుతుందని, ఆపరేషన్లు చేయించుకునే వారికి విజయవాడలో వసతి తో పాటు ఫౌండేషన్ వాలంటీర్లతో భోజనం వసతి ఏర్పాటు చేశామని ఎవరికి ఏ ఇబ్బంది లేకుండా చూస్తామని ఇంకా ఆపరేషన్లు చేయించుకునేవారు ఉన్నట్లయితే మాకు తెలియజేయాలని వారికి అన్ని ఏర్పాట్లు చేసామని వాటిని మీరు ఉపయోగించుకోవాలని కోరి ఉన్నారు. ఇంకా జనార్ధన్ వారి మనసు విప్పి మాట్లాడుతూ నాడు నందమూరి తారకరామారావు నన్ను ఆదరించి సహకార రంగంలో, రాజకీయ రంగంలో ఉన్నత స్థాయిలో నిలిపినందుకు మరియు గౌరవనీయులు మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుతో గత 20 సంవత్సరాలుగా వారి వెన్నంటూ ఉంటూ నాకు మంచి అవకాశం కల్పించి శాసనమండలి సభ్యుడిగా ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన ముఖ్యమంత్రివర్యుల కు ధన్యవాదాలు తెలియజేస్తూ! ఈ ప్రాంత ప్రజలతో గత 40 సంవత్సరాలగా నాకున్న అనుబంధాన్ని వారి అభిమానాన్ని చూర్గొన్న నాకు, నా ప్రజల కొరకు ఎంతో కొంత సేవ చేసి వారి రుణాన్ని తీర్చుకోవాలని ఉద్దేశంతో, నా కుటుంబం నా కుమారుడు రాజవర్ధన్, కుమార్తె గౌతమి సరోజలు, ఆలోచించి వారి అమ్మ జయప్రద పేరుతో ఒక ఫౌండేషన్ స్థాపించి ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతో, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే సంకల్పంతో, మనిషికి ముఖ్యమైన అవయవం నయనం ప్రధానం అనుకుని దానితో కంటి వైద్య శిబిరాలు నెలకొల్పి వారికి మెరుగైన సేవలు అందించాలనే మంచి ఉద్దేశంతో , గత రెండు సంవత్సరాలుగా 40 వేల మందికి పైగా సేవలు అందించుచూ ఉన్న మా కుటుంబం మా పిల్లలు కష్టపడి సంపాదించిన దానిలో కొంత మేరకు ఖర్చు చేయాలని వారి నిర్ణయాన్ని నేను ఆమోదిస్తూ! ఫౌండేషన్ లో చైర్మన్ గా నేను బాధ్యతలు తీసుకొని జగ్గయ్యపేట నియోజకవర్గంలో కూడా ప్రతి గ్రామానికి , పట్టణంలో ఉన్న ప్రజలందరికీ ఉచిత కంటి వైద్య సేవలు అందించి చూపులోపములు ఉన్నవారికి కళ్ళజోడు అందించడం, శుక్లములు ఉన్నవారికి ఆపరేషన్ చేయించడం ద్వారా మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉన్నత ఆశయంతో గత నాలుగు నెలలుగా వైద్య శిబిరాలు ప్రారంభించి 13112 మందికి కంటి వైద్యముతో పాటు జనరల్ వైద్య సేవలు అందించామని , రక్త ,బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారందరికీ మందులు ఉచితంగా అందజేశామని, మరియు మున్ముందు కూడా నియోజకవర్గ వ్యాప్తంగా నిరంతరాయంగా సేవలు అందించటానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలియజేసినారు. ఈ వైద్య శిబిరాలకు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొని సహాయ సహకారాలు అందించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# పేదరికం లేని సమాజం దిశగా తెలంగాణ అడుగులు.. ఐదేళ్లలో 14 నుంచి రెండో స్థానానికి..!



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం పేదరికాన్ని తగ్గించడంలో దేశంలోనే రెండో స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. ఒకప్పుడు పేదరికంలో మగ్గిన ఎంతోమంది ఇప్పుడు మధ్యతరగతి జీవితానికి దగ్గరయ్యారు. ప్రభుత్వం ప్రత్యేక విధానాలు, అవిశ్రాంత కృషి ఫలితంగా ఇది సాధ్యమైంది. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో తెలంగాణ రాష్ట్రం ముందుంది.తెలంగాణ రాష్ట్రం పేదరికం నిర్మూలనలో దేశంలోనే రెండో స్థానంలో నిలిచి సత్తా చాటింది. 'నియో-మిడిల్ క్లాస్' (పేదరికం నుంచి బయటపడి మధ్యతరగతికి చేరువవుతున్న వర్గం)ను సృష్టించడంలో రాష్ట్రం గణనీయమైన ప్రగతి సాధించింది. నీతి ఆయోగ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం.. 'పేదరికం లేని సమాజం' అనే లక్ష్యంలో తెలంగాణ 91 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్న తమిళనాడుకు చేరువగా నిలిచింది. ఈ విజయం ప్రభుత్వ విధానాలు, సుస్థిర అభివృద్ధి వల్ల ప్రజల జీవితాల్లో వస్తున్న నిజమైన మార్పును సూచిస్తోంది.భారతదేశ అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుంది. వేగవంతమైన వృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా వేలాది మంది ప్రజలను పేదరికం నుంచి 'నియో-మిడిల్ క్లాస్'లోకి మార్చింది. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో (%ాణ+ం%) ఒకటైన 'పేదరికం లేని సమాజం' లక్ష్యాన్ని చేరుకోవడంలో తెలంగాణ అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. 2023-24 సంవత్సరానికిగానూ.. తెలంగాణ ఈ లక్ష్యంలో 91 పాయింట్లు సాధించి దేశంలో రెండో స్థానంలో నిలిచింది. కేవలం తమిళనాడు (92 పాయింట్లు) మాత్రమే తెలంగాణ కంటే ముందుంది. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ 86 పాయింట్లతో తెలంగాణకు దగ్గరగా ఉంది.తెలంగాణ సాధించిన ఈ విజయం ప్రభుత్వ విధానాలు, ఆర్థిక వృద్ధి నేరుగా ప్రజల జీవితాలపై చూపిస్తున్న ప్రభావాన్ని స్పష్టం చేస్తోందని అధికారులు చెబుతున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం ఇటీవల తన ప్రసంగంలో నియో-మిడిల్ క్లాస్ వర్గాన్ని.. వారికి జీఎస్టీ రేట్ల తగ్గింపుల ద్వారా కలిగిన ప్రయోజనాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఐక్యరాజ్యసమితి లక్ష్యాల ప్రకారం.. రోజుకు 1.25 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవించేవారిని తీవ్ర పేదలుగా పరిగణిస్తారు. 2030 నాటికి తీవ్ర పేదరికాన్ని నిర్మూలించాలన్న ఐక్యరాజ్యసమితి లక్ష్యానికి తెలంగాణ సాధించిన ఈ విజయం ఎంతో ముఖ్యమైనది. వాతావరణ మార్పులు, ఆర్థిక సంక్షోభాలు, సామాజిక సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని ప్రజల్లో పెంచడం కూడా ఈ లక్ష్యాలలో ఒక భాగం.నీతి ఆయోగ్ ఎస్‌డీజీ సూచీ రాష్ట్రాల పనితీరును అంచనా వేస్తుంది. ఈ సూచీలో ఆరోగ్య బీమా లేదా ప్రభుత్వ పథకాల ద్వారా ఆరోగ్య సేవలు పొందుతున్న కుటుంబాల సంఖ్య వంటి సూచికలను పరిగణనలోకి తీసుకుంటారు. తెలంగాణలో 69 శాతం పైగా కుటుంబాలు ఆరోగ్య బీమా పరిధిలో ఉన్నాయని తాజా నివేదికలు చెబుతున్నాయి. ఇది గత కొన్నేళ్లలో పోలిస్తే గణనీయమైన పురోగతిని సాధించింది. 2020-21లో తెలంగాణ 68 పాయింట్లతో 14వ స్థానంలో ఉండగా.. 2019-20లో కేవలం 52 పాయింట్లతో అదే 14వ స్థానంలో నిలిచింది. కానీ ఐదేళ్లలో దేశంలోనే రెండో స్థానానికి చేరుకోవటం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో సాధించిన విజయానికి నిదర్శనంగా నిలిచాయి.

# హాస్పిటల్ వెళ్లకుండానే ఫ్రీగా సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలు.. అందుబాటులో ఉస్మానియా డాక్టర్లు




తెలంగాణ వైద్యారోగ్యశాఖ వినూత్నంగా టెలిమెడిసిన్ సేవలను అందు బాటులోకి తెచ్చింది. ఇకపై బస్తీ దవాఖానాలు, అర్బన్ హెల్త్ సెంటర్ల ద్వారానే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు పొందవచ్చు. ఉస్మానియా ఆసుపత్రి ఈ సేవలను అందిస్తోంది. దీని ద్వారా వృద్ధులు, మహిళలకు ఆసుపత్రుల చుట్టూ తిరిగే శ్రమ తప్పుతుంది.తెలంగాణ వైద్యారోగ్యశాఖ విప్లవాత్మకమైన అడుగు వేసింది. పెద్దాసుపత్రులకు వెళ్లకుండానే సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ముఖ్యంగా ఉస్మానియా జనరల్ ఆసుపత్రి ఈ టెలిమెడిసిన్ సేవలను విజయవంతంగా అందిస్తోంది. ప్రతిరోజూ 80 నుంచి 100 మంది రోగులు ఈ సేవలను ఉపయోగించుకుంటున్నారని డాక్టర్లు చెబుతున్నారు. వృద్ధులు, మహిళలు ఇక మీదట పెద్దాసుపత్రులకు వెళ్లేందుకు పడుతున్న ఇబ్బందులు ఈ సేవలతో తగ్గనున్నాయి.సాధారణంగా బస్తీ దవాఖానాలు, అర్బన్ హెల్త్ సెంటర్లలో ప్రాథమిక వైద్య సేవలు మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఏవైనా ప్రత్యేక వైద్య సేవలు అవసరమైతే రోగులు ఉస్మానియా, గాంధీ వంటి పెద్ద ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో సమయం, డబ్బుతో పాటు శ్రమ కూడా అధికంగా ఉంటోంది. ఈ సమస్యను అధిగమించడానికి, టెలిమెడిసిన్ సేవలను బస్తీ దవాఖానాలు, అర్బన్ హెల్త్ సెంటర్లతో అనుసంధానం చేశారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సుమారు 250 బస్తీ దవాఖానాలు, 90కి పైగా అర్బన్ హెల్త్ సెంటర్లు ఉన్నాయి. ఇక్కడ జ్వరం, జలుబు, మధుమేహం, రక్తపోటు వంటి ప్రాథమిక వ్యాధులకు చికిత్స అందిస్తారు. ఒకవేళ రోగులకు గ్యాస్ట్రో, ఆర్థో లేదా ఇతర సూపర్‌స్పెషాలిటీ వైద్య సలహాలు అవసరమైతే.. బస్తీ దవాఖానాల్లోని వైద్యులు తమ వద్ద ఉన్న ట్యాబ్ ద్వారా నేరుగా ఉస్మానియా టెలిమెడిసిన్ కేంద్రంలోని నిపుణులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడేందుకు అవకాశం కల్పిస్తారు.దీనికోసం ముందుగా స్లాట్ బుక్ చేసి, నిపుణులైన వైద్యులను అందుబాటులో ఉంచుతారు. రోగులు చెప్పే లక్షణాలను బట్టి, వైద్యులు ఈ-సంజీవని పోర్టల్ ద్వారా అవసరమైన పరీక్షలు, మందులను సూచిస్తారు. ఒకవేళ సర్జరీలు అవసరమైతేనే రోగిని నేరుగా ఉస్మానియా ఆసుపత్రికి రప్పిస్తారు. ఈ సేవలతో వృద్ధులు, మహిళలు క్యూలో నిలబడాల్సిన అవసరం లేకుండానే ఇంటికి దగ్గరలో ఉన్న బస్తీ దవాఖానాల్లోనే నిపుణుల సలహాలు పొందవచ్చు.మధుమేహం, అధిక రక్తపోటు వంటి దీర్ఘకాలిక సమస్యలు, కీళ్ల నొప్పులు, జనరల్ మెడిసిన్, గుండె సంబంధిత సమస్యలు, జీర్ణకోశ సమస్యలు, చర్మ వ్యాధులు, మహిళలకు సంబంధించిన సమస్యలు, ఫిజియోథెరపీ సలహాలు అందించనున్నారు. ఈ సేవలతో ప్రజలకు సమయం ఆదా అవడమే కాకుండా.. పెద్దాసుపత్రులకు వెళ్లే ఆర్థిక భారం కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. టెలిమెడిసిన్ భవిష్యత్తులో వైద్య రంగాన్ని మరింత సులభతరం చేస్తుందని భావిస్తున్నారు.

# పవన్ కళ్యాణ్‌కు కొత్త తలనొప్పి.. జనసేనలో చిచ్చు పెట్టిన పదవి.. నేరుగా అధినేతకే లేఖాస్త్రం..!



అమరావతి :శ్రీకాళహస్తి జనసేనలో ఓ నామినేటెడ్ పదవి చిచ్చు రేపింది. కొట్టే సాయి ప్రసాద్‌కు శ్రీకాళహస్తి ఆలయ ఛైర్మన్ పదవి అప్పగించడంపై జనసేన మాజీ ఇంఛార్జి కోట వినూత వర్గం భగ్గుమంటోంది. ఈ మేరకు కొట్టే సాయికి శ్రీకాళహస్తి ఆలయ ఛైర్మన్ పదవి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ కోట వినూత జనసేనాని పవన్ కళ్యాణ్‌కు బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరోవైపు డ్రైవర్ హత్య కేసు ఆరోపణలతో కోట వినూతను జనసేన సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే.జనసేన పార్టీలో ఓ నామినేటెడ్ పదవి చిచ్చు రేపింది. దీంతో నేరుగా అధినేత పవన్ కళ్యాణ్‌కే లేఖాస్త్రాలు సంధిస్తున్నారు అక్కడి నేతలు. అసలు విషయంలోకి వస్తే ఏపీలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవులను విడతల వారీగా భర్తీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా వరకూ నామినేటెడ్ పోస్టులను భర్తీ చేశారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ల నుంచి ఆలయాల కమిటీల ఛైర్మన్ల వరకూ చాలా పదవులను భర్తీ చేశారు. మూడు పార్టీలు సమన్వయంతో నామినేటెడ్ పదవులను పంచుకున్నాయి. అయితే శ్రీకాళహస్తి ఆలయ ఛైర్మన్ ఎంపిక వ్యవహారం మాత్రం జనసేనలో చిచ్చు రేపింది.శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ పదవి జనసేన పార్టీలో వివాదం రేపింది. శ్రీకాళహస్తి ఆలయ ఛైర్మన్‌గా కొట్టే సాయి ప్రసాద్‌ను నియమించడంపై శ్రీకాళహస్తి జనసేన మాజీ ఇంఛార్జి కోట వినూత అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంపై తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు కోట వినూత రాసిన బహిరంగ లేఖ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవాలంటూ కోట వినూత లేఖలో స్పష్టం చేశారు.శ్రీకాళహస్తి ఆలయ ట్రస్టు బోర్డ్ ఛైర్మన్ పదవిని కొట్టే సాయి ప్రసాద్‌కు ఇవ్వడాన్ని తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని.. మహిళలంటే కనీస గౌరవం లేని అలాంటి వ్యక్తికి శ్రీకాళహస్తి ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ పదవి ఇవ్వడం సమంజసం కాదని కోట వినూత లేఖలో పేర్కొన్నారు. తనపై జరిగిన రాజకీయ కుట్రలో కొట్టే సాయి ప్రసాద్‌కు కూడా భాగం ఉందని.. ప్రధాన వ్యక్తులలో అతనొకరని కోట వినూత ఆరోపించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి, నాదెండ్ల మనోహర్‌కు, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్‌కు, ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్‌కు వివరించడ జరిగిందని లేఖలో పేర్కొన్నారు. తనకు జరిగిన సమస్య పవన్ కళ్యాణ్ వరకూ చేరలేదేమోనని కోట వినూత లేఖలో అనుమానం వ్యక్తం చేశారు.మరోవైపు శ్రీకాళహస్తిలో జనసేన పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు ఎంతో మంది ఉన్నారన్న కోట వినూత.. అర్హులైన వారిని గుర్తించి ఆలయ ఛైర్మన్ పదవికి ఎంపిక చేయాలని కోరారు. మహిళలంటే గౌరవం లేని వ్యక్తికి ఆలయ ఛైర్మన్ బాధ్యతలు ఇవ్వడం సరికాదన్న కోట వినూత.. పవన్ కళ్యాణ్ తన నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని సూచించారు. త్వరలోనే అన్ని ఆధారాలతో మీడియా ముందుకు వస్తానంటూ కోట వినూత బహిరంగ లేఖ విడుదల చేశారు. మరోవైపు హత్య కేసు ఆరోపణల నేపథ్యంలో కోట వినూతను జనసేన పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే.మరోవైపు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న కొట్టే సాయి ప్రసాద్.. గతంలో ఓసారి వార్తల్లో వైరల్ అయ్యారు. వైసీపీ హయాంలో జనసేన పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓ ధర్నా చేపట్టింది. ఈ ధర్నాలో పాల్గొన్న కొట్టే సాయిని అప్పటి శ్రీకాళహస్తి సీఐ అంజూయాదవ్ చెంప దెబ్బ కొట్టడం అప్పట్లో నెట్టింట వైరల్ అయ్యింది. అనంతరం పవన్ కళ్యాణ్ కూడా కొట్టే సాయిని పరామర్శించారు. తాజాగా కూటమి ప్రభుత్వంలో ఆయనకు శ్రీకాళహస్తి ఆలయ ఛైర్మన్ పదవిని కట్టబెట్టారు.

# ఆ నియోజకవర్గానికి టీడీపీ కొత్త ఇంఛార్జ్ నియామకం.. వైసీపీ నుంచి ఆమె తండ్రి ఇంఛార్జ్




అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో తండ్రీకూతుళ్లు వేర్వేరు పార్టీల నుంచి ఇంఛార్జ్‌లుగా నియమితులయ్యారు. వైఎస్సార్‌సీపీ ఇంఛార్జ్‌గా గొల్లపల్లి సూర్యారావు ఉండగా, ఆయన కుమార్తె గొల్లపల్లి అమూల్యను టీడీపీ ఇంఛార్జ్‌గా నియమించింది. దీంతో రాజోలు నియోజకవర్గంలో తండ్రి ఒక పార్టీ నుంచి, కూతురు మరో పార్టీ నుంచి రాజకీయాలు చేయనుండటం చర్చనీయాంశంగా మారింది.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఒకే నియోజకవర్గానికి తండ్రీకూతుళ్లు ఇంఛార్జ్‌లు అయ్యారు. అయితే తండ్రీకూతుళ్లే అయినా సరే వేర్వేరు పార్టీల నుంచి ఇంఛార్జ్‌ల హోదాల్లో ఉన్నారు. ఈ ఆసక్తికర పరిణామం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో జరిగింది. రాజోలు టీడీపీ ఇంఛార్జ్‌గా గొల్లపల్లి అమూల్య ను అధిష్టానం నియమించింది.. ఈ మేరకు ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఒక ప్రకటనను విడుదల చేశారు. గొల్లపల్లి అమూల్య మాజీ మంత్రి, ప్రస్తుత రాజోలు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంఛార్జ్ గొల్లపల్లి సూర్యారావు కూతురు. దీంతో రాజోలు నియోజకవర్గంలో తండ్రి (వైఎస్సార్‌సీపీ) వర్సెస్ కూతురు (టీటీడీపీ) అన్నట్లుగా రాజకీయాలు కొనసాగనున్నాయి. గొల్లపల్లి సూర్యారావుకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. ఆయన టీడీపీలో చేరి రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. 1989లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అల్లవరం నియోజకవర్గం నచి పోటీచేసి ఓడిపోయారు. సూర్యారావు 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అల్లవరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేబినెట్‌లో చిన్న పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన 2014లో రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయన 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యేగా పోటీచేసి విజయం సాధించారు. రోజోలు నుంచి 2019లో మరోసారి టీడీపీ నుంచి పోటీచేసి ఓడిపోయారు. గొల్లపల్లి సూర్యారావు 2024లో టీడీపీకి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరి రాజోలు నుంచి పోటీచేసి జనసేన పార్టీ అభ్యర్థి దేవ వరప్రసాద్ చేతిలో ఓడిపోయారు. అప్పటి నుంచే ఆయన రాజోలు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంఛార్జ్‌గా ఉన్నారు. 2024 ఎన్నికల్లో రాజోలు నియోజకవర్గ పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. రాజోలు సీటు కోసం టీడీపీ, జనసేన పార్టీలు పోటీపడ్డాయి.. 2019 ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుచుకున్న ఏకైక స్థానం కావడంతో ఆ సీటు తమకు కావాలని ఆ పార్టీ కోరింది. గొల్లపల్లి సూర్యారావు కూడా టీడీపీ నుంచి పోటీచేయాలని ప్రయత్నించారు. కానీ జనసేనపార్టీ ఆ టికెట్ కోసం పట్టుబట్టడంతో సూర్యారావుకు టికెట్ లేదని తేలింది. ఈ క్రమంలో ఆయన టీటీపీకి గుడ్ బై చెప్పి వైఎస్సార్‌సీపీలో చేరారు. రాజోలు నుంచి పోటీచేసి గెలుపు దక్కలేదు. ప్రస్తుతం రాజోలు వైఎస్సార్‌సీపీ ఇంఛార్జ్‌గా సూర్యారావు ఉండగా.. తాజాగా టీడీపీ కూడా నియోజకవర్గ ఇంఛార్జ్‌గా గొల్లపల్లి సూర్యారావు కుమార్తె గొల్లపల్లి అమూల్యను నియమించడం చర్చనీయాంశంగా మారింది. తాజా నియామకంతో రాజోలు నియోజకవర్గ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.

# వైసీపీ ఎమ్మెల్యే గెలిచిన నియోజకవర్గానికి టీడీపీ కొత్త ఇంఛార్జ్.. ఈసారి ఆమెకి ఛాన్స్



అమరావతి :తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆలూరు నియోజకవర్గానికి వైకుంఠం జ్యోతిని కొత్త ఇన్‌ఛార్జ్‌గా నియమించింది. ఆమె టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం ప్రసాద్ సతీమణి. గతంలో ఇన్‌ఛార్జ్‌గా ఉన్న వీరభద్ర గౌడ్‌ను తొలగించారు. వైకుంఠం కుటుంబానికి టీడీపీతో మొదటి నుంచి అనుబంధం ఉంది. 2029 ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తానని జ్యోతి తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.టీడీపీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది.. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఉన్న ఆ నియోజకవర్గానికి కొత్తగా ఇంఛార్జ్‌ను నియమించింది. మరోసారి మహిళా నేతకు అవకాశం కల్పించింది. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం ఇంఛార్జ్‌గా టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మాజీ ఎంపీపీ వైకుంఠం ప్రసాద్ సతీమణి వైకుంఠం జ్యోతి ని అధిష్ఠానం నియమించింది. ప్రస్తుతం ఇంఛార్జ్‌గా ఉన్న వీరభద్ర గౌడ్‌ను బాధ్యతల నుంచి టీడీపీ తప్పించింది. ఈ మేరకు ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటన విడుదల చేశారు. వైకుంఠం కుటుంబం టీడీపీలో మొదటి నుంచి కొనసాగుతోంది. వాస్తవానికి గత ఎన్నికల్లో వైకుంఠం కుటుంబం టికెట్ ఆశించినా దక్కలేదు. ఆలూరు నియోజకవర్గంలో అందర్నీ కలుపుకుని టీడీపీ బలోపేతానికి కృషి చేస్తానని ఇంఛార్జ్ వైకుంఠం జ్యోతి తెలిపారు.ఆలూరు నియోజకవర్గంలో వైకుంఠం శ్రీరాములు కుటుంబానికి టీడీపీతో అనుబంధం ఉంది. 1982లో టీడీపీ ఆవిర్భావం నుండి ఆ కుటుంబం పార్టీలో ఉంది. 1985లో వైకుంఠం శ్రీరాములు కుమారుడు వైకుంఠం ప్రసాద్ చిప్పగిరి ఎంపీపీగా ఎన్నికయ్యారు. వైకుంఠం ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. 1983, 1987 (ఉప ఎన్నిక), 1994 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపు కోసం వైకుంఠం కుటుంబం కృషి చేసింది. 2006లో వైకుంఠం శ్రీరాములు దంపతులు హత్యకు గురయ్యారు.. ఈ ఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. 2011లో వైకుంఠం ప్రసాద్ ఆలూరు నియోజకవర్గం ఇంఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టారు. 2014లో ప్రసాద్ టికెట్ ఆశించినా వీరభద్రగౌడ్‌కు అవకాశం రాలేదు. అధిష్ఠానం వీరభద్రగౌడ్‌కు అవకాశం ఇచ్చింది. ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోయినా, నియోజకవర్గం ఇన్‌చార్జిగా కొనసాగారు. 2019లో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పోటీ చేసినా ఓడిపోయారు. ఆమె ఓడిపోయినా ప్రతిపక్షంలో పార్టీ ఇంఛార్జ్‌గా కొనసాగారు. 2024 ఎన్నికల్లో మళ్లీ వీరభద్రగౌడ్‌కు టికెట్ ఇచ్చారు.. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి గెలిచినా, ఆలూరులో మాత్రం ఓడిపోయింది. ఓటమి తరువాత వీరభద్ర గౌడ్ ఏడాది పాటు పార్టీ ఇంఛార్జ్‌గా ఉన్నారు. అయితే ఇటీవల ఆలూరు నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ కోసం జిల్లా ఇంఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ బస్తిపాటి నాగ రాజు, ఆర్టీసీ కడప రీజన్ చైర్మన్ పూల నాగరాజులతో త్రిసభ్య కమిటీని నియమించారు. ఆలూరు నియోజకవర్గంలో గత 30 ఏళ్లుగా టీడీపీ విజయం సాధించలేదు. అక్కడ వైకుంఠం, కోట్ల, వీరభద్రగౌడ్, గుమ్మనూరు జయరాం వర్గాలు ఉన్నాయి. దివంగత కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడి కుటుంబం కూడా ఉంది. దీంతో ఆలూరు రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు వైకుంఠం జ్యోతి. 2029లో టీడీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. సీఎం చంద్రబాబు, నారా లోకేశ్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతా నన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. 'మా పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, యువనేత, విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నాపై ఎంతో నమ్మకంతో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు. వారి నమ్మకాన్ని తప్పకుండా నిలబెడుతాను. నాకు వర్గాలతో సంబంధం లేదు, పార్టీ నిర్ణయాలే శిరోధార్యం' అన్నారు.దివంగత కేడీసీసీబీ మాజీ చైర్మన్ వైకుంఠం శ్రీరాములు ఆశయాలను నెరవేరుస్తామని.. టీడీపీ కార్యకర్తల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందరినీ కలుపుకొని 2029లో ఆలూరులో టీడీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. కార్యకర్తలు, మండల నాయకులు తనను స్వేచ్ఛగా కలిసి సమస్యలు చెప్పుకోవచ్చన్నారు. ఆలూరు నియోజకవర్గంలోని వలసలు, తాగునీటి సమస్యల నివారణకు కృషి చేస్తానన్నారు వేదావతి ప్రాజెక్టును పూర్తి చేయడమే తన ప్రథమ లక్ష్యమని.. తనకు ఈ బాధ్యతలు ఇచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.


# సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు.. మాజీ డీఎస్పీ నళినిని కలిసిన యాదాద్రి కలెక్టర్



సోషల్ మీడియాలో వీలునామా, మరణ వాంగ్మూలంతో మాజీ డీఎస్పీ నళిని చేసిన పోస్ట్.. తీవ్ర చర్చనీయాంశంగా మారడంతో.. తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో.. యాదాద్రి కలెక్టర్ ఆమె ఇంటికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి.. ఆమెకు అన్ని రకాల సహాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సర్వీసు పరమైన సమస్యలు, ఆరోగ్య పరిస్థితి, చికిత్సకు సంబంధించి.. అన్నీ ప్రభుత్వం చూసుకుంటుందని స్పష్టం చేశారు.మాజీ డీఎస్పీ నళినిని.. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు.. స్వయంగా నళిని ఇంటికి వెళ్లిన కలెక్టర్ హనుమంతరావు.. ఆమెతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్.. ఆమెకు సహాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ధైర్యం చెప్పారు. ఈ క్రమంలోనే ఆమె సర్వీసుకు సంబంధించిన అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని.. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని.. నళినికి కలెక్టర్ వివరించారు. అదే సమయంలో ప్రస్తుతం ఆమె అనారోగ్యం బారిన పడినట్లు వెలుగులోకి రాగా.. చికిత్సకు అయ్యే ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ఆమెకు కలెక్టర్ చెప్పారు.మాజీ డీఎస్పీ నళిని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ హనుమంతరావు.. సాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. డీఎస్పీగా రాజీనామా చేసిన నళిని సర్వీస్‌కు సంబంధించి.. పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తేల్చి చెప్పారు. ఇక ఆమె చికిత్స కోసం ఎంత ఖర్చు అయినా అదంతా ప్రభుత్వమే భరిస్తుందని కలెక్టర్ సమాచారం అందించారు. ఇప్పుడే కాకుండా గతంలో మెడికల్ ట్రీట్‌మెంట్‌కు అయిన ఖర్చులను కూడా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి అందిస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఎలాంటి సహాయం కావాలన్నా.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు ఆమెకు కలెక్టర్ వివరించారు.అయితే.. కలెక్టర్ మాటలకు స్పందించిన నళిని.. తాను ఆయుర్వేదం, యోగాతో అనారోగ్యం నుంచి కోలుకుంటున్నట్లు తెలిపారు. దీనికి తనకు భారీగా ఏమీ ఖర్చులు కాలేదని చెప్పినట్లు కలెక్టర్ హనుమంతరావు వెల్లడించారు. సర్వీస్ నిబంధనల గురించి నళిని కలెక్టర్‌ను పలు ప్రశ్నలు అడగ్గా.. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనారోగ్యం నుంచి ఆమె త్వరలోనే పూర్తిగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు వివరించారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్నానంటూ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన నళిని.. వీలునామా, మరణ వాంగ్మూలం పేరుతో ఒక లేఖను తన ఫేస్‌బుక్ పేజీలో ఆదివారం పోస్ట్ చేయడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారిన విషయం తెలిసిందే. దీంతో ప్రభుత్వం వెంటనే స్పందించి.. కలెక్టర్‌ను ఆమె ఇంటికి పంపించింది. ఇక తెలంగాణ ఉద్యమం జోరుగా సాగుతున్న సమయంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతుగా 2011లో డీఎస్పీగా ఉన్న నళిని.. తన ఉద్యోగానికి రాజీనామా చేశారు.2023లో తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. నళిని కేసును సమీక్షించిన సీఎం.. ఆమెను తిరిగి సర్వీసులోకి తీసుకోవడం సాధ్యమేనా అని నిర్ణయించాలని పోలీసులను ఆదేశించారు. అయితే తాను ఆధ్యాత్మిక మార్గంలోకి అడుగుపెట్టానని, మతపరమైన ఆచారాలను ప్రోత్సహించడంలో నిమగ్నమై ఉన్నానని నళిని ప్రకటించారు.

# వందే భారత్ రైళ్ల కారణంగా ఆ ఎక్స్‌ప్రెస్ రైలుకు తప్పని తిప్పలు..

## గంటల తరబడి వెయిటింగ్!



హైదరాబాద్: గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించే ప్రయాణికులకు గత కొన్ని రోజులుగా తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో ఆ రైలు ఎక్కాలంటేనే ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఆ మార్గంలో ప్రయాణించే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను పంపించేందుకు.. గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలును అధికారులు గంటల తరబడి ఆపేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. అయితే సరిపడా ట్రాక్‌లు ఉన్నా.. గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలును ఆపుతున్నారని.. ప్రయాణికులు మండిపడుతున్నారు.వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల అందుబాటులోకి వచ్చిన తర్వాత.. రైలు ప్రయాణికులకు మరింత వేగవంతమైన, సుఖవంతమైన ప్రయాణాలు లభిస్తున్నాయి. కొంచెం టికెట్ ధర ఎక్కువే అయినప్పటికీ.. వందే భారత్ రైళ్లు ఎక్కేందుకు ప్రయాణికులు ఎగబడుతున్నారు. ఇది ఒక రకంగా వందే భారత్ రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్ అయినప్పటికీ.. మిగితా రైళ్లలో ప్రయాణించే వారికి మాత్రం పెద్ద తలనొప్పిగా మారింది. ఈ వందేభారత్ సూపర్ ఫాస్ట్ రైళ్ల రాకపోకల కారణంగా ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ల రైళ్లను గంటల తరబడి రైల్వే శాఖ అధికారులు ఆపడంపై ప్రయాణికుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.వందే భారత్ రైళ్ల రాకపోకల కారణంగా.. గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలును అధికారులు ఆపేయడంతో.. ఈ రైలెక్కాలంటేనే ప్రయాణికులు బెంబేలెత్తిపోతున్నారు. మధ్యాహ్న సమయంలో ప్రయాణించే ఈ గోల్కొండ రైలు.. యాదాద్రి భువనగిరి, ఆలేరు, జనగామ, కాజీపేట, వరంగల్ స్టేషన్లకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి యాదాద్రి భువనగిరి, కాజీపేట జంక్షన్ రైలు మార్గంలో విశాఖపట్నం, నాగ్‌పూర్‌లకు వెళ్లే రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రతి రోజూ ఉదయం, మధ్యాహ్నం ఒంటి గంట మధ్య రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. అయితే ఈ వందే భారత్ రైళ్లు సికింద్రాబాద్ తర్వాత వరంగల్ రైల్వే స్టేషన్‌లో మాత్రమే ఆగుతాయి.ఇందు కోసం కాజీపేట జంక్షన్ మీదుగా భువనగిరి నుంచి సికింద్రాబాద్‌కు.. సికింద్రాబాద్–భువనగిరి–కాజీపేటల మధ్య ప్రయాణం చేయాల్సిన గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లను పదే పదే గంటల తరబడి ఆపుతూ ఉన్నారు. దీనివల్ల గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ప్రయాణ సమయం పెరగడమే కాకుండా.. ప్రయాణికుల సమయం వృథా అవుతోంది. రైళ్లు ప్రయాణించేందుకు సరిపడా ట్రాకులు ఉన్నప్పటికీ.. గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలును ఎందుకు నిలిపేస్తున్నారని రైల్వే అధికారులను ప్రయాణికులు ప్రశ్నించినా సరైన సమాధానం ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు.ఇక భువనగిరి స్టేషన్‌లో 3 ప్లాట్‌ఫారలు ఉండగా.. మొత్తం 26 రైళ్లు మాత్రమే ఆపుతున్నారు. అందులో 8 సూపర్‌ఫాస్ట్‌లు, 4 మెము ప్యాసింజర్లు, 14 ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఉన్నాయి. దక్షిణ్, గౌతమి, సిర్పూర్ కాగజ్‌నగర్, భాగ్యనగర్, గోల్కొండ, ఈస్ట్‌కోస్ట్, కృష్ణా, పుష్‌పుల్, కాకతీయ, బీదర్, ఇంటర్‌సిటీ రైళ్లు మాత్రమే భువనగిరిలో ఆపుతున్నారు. వందే భారత్, తెలంగాణ, శాతవాహన, పద్మావతి వంటి రైళ్లు భువనగిరిలో ఆగడం లేదని ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కీలక రైల్వే స్టేషన్‌కు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# రాజీనామాలు, దీక్షలు

## జగన్ సంచలనం, ముహూర్తం ఫిక్స్..!



అమరావతి :ఏపీ రాజకీయాలు కొత్త టర్న్ తీసుకుంటున్నాయి. మాజీ సీఎం జగన్ సంచలన నిర్ణయం దిశగా కసరత్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు పూర్తి కావటంతో ఇక ప్రజల్లోకి వెళ్లాలని జగన్ డిసైడ్ అయ్యారు. కూటమి పార్టీల పైన ఒత్తిడి పెంచే వ్యూహాలకు పదును పెడుతున్నారు. మెడికల్ కాలేజీల అంశం పైన నిరసనలకు సిద్ధం అవుతున్నారు. అదే సమయం లో ఎమ్మెల్యేలు.. ఎంపీలతో రాజీనామాల అంశం పైన ఆలోచన చేస్తున్నారు. మెడికల్ కాలేజీల అంశం పైన నిరసన దీక్షలో తానే పాల్గొనాలని నిర్ణయించారు.మాజీ సీఎం జగన్ తిరిగి రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నారు. మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధానాన్ని మాజీ సీఎం జగన్ వ్యతిరేకిస్తున్నారు. తమ హయాంలో 16 మెడికల్ కాలేజీలకు అనుమతి తెచ్చమని.. ఆరు కాలేజీ లను వివిధ దశల్లో పూర్తి చేసామని గుర్తు చేస్తున్నారు. మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చేసే ఆలోచనలను తాము వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు టెండర్లు పిలిచి.. ఎవరికి అప్పగించినా తామ అధికారంలోకి వచ్చిన తరువాత తిరిగి తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, ప్రభుత్వం మాత్రం మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేయటం లేదని.. పీపీపీ విధానంలో 2028 నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేస్తోంది.కాగా, ప్రభుత్వం నాలుగు మెడికల్ కాలేజీల నిర్వహణ పైన నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో.. ఇప్పుడు జగన్ ఈ అంశం పైన పోరాటానికి సిద్ధం అవుతున్నారు. అటు అసెంబ్లీకి ఎమ్మెల్యేలు హాజరు కాకపోవటం తో అనర్హత అంశం పైన అధికార పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యల విషయం లోనూ జగన్ సీరియస్ గా ఉన్నారు. అనర్హత వేటుకు సిద్ధం అయితే.. ఎమ్మెల్యేలతో పాటుగా ఎంపీ లతోనూ రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళ్లాలని జగన్ భావిస్తున్నారు. ఈ నెల 24 జరిగే పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఈ అంశం పైన చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. రాజీనామాలు చివరి అస్త్రంగా ఉండాలని.. ఇప్పుడు మెడికల్ కాలేజీల వ్యవహారంలో రాష్ట్ర స్థాయిలో నిరసనలు తీవ్రతం చేయాలని పార్టీ ముఖ్య నేతలు అభిప్రాయ పడుతున్నారు.దీంతో.. జగన్ ఈ సమావేశంలో కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. మెడికల్ కాలేజీల విషయంలో దసరా తరువాత రాష్ట్ర స్థాయి నిరసన దీక్ష కు జగన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. నంద్యాల లేదా విజయవాడ కేంద్రంగా నిరహార దీక్ష చేయాలని జగన్ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. వరుస నిరసనల తరువాత ప్రభుత్వ ఆలోచన మారకుంటే రాజీనామాలు చేయాలని జగన్ ప్లాన్ గా పార్టీ నేతలు చెబుతున్నారు. దీంతో.. ఈ నెల 24న జరిగే సమావేశంలో జగన్ ఈ అంశం పైన పోరు బాట... దీక్ష.. భవిష్యత్ కార్యాచరణ ఖరారు చేయనున్నారు. ఎన్నికల్లో ఓడిన తరువాత జగన్ తొలి నిరసన పోరులో స్వయంగా పాల్గొనాలని నిర్ణయించటంతో... ఇప్పుడు ఈ వ్యవహారం ద్వారా ఏపీ రాజకీయాలు కొత్త మలుపు తీసుకొనే అవకాశం కనిపిస్తోంది.

# హైదరాబాద్ టు అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే, ట్రైన్ మార్గం..

## తగ్గనున్న 70 కి.మీ దూరం, సీఎం రేవంత్ ప్రయత్నాలు



హైదరాబాద్: తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణ, పరిహారం చెల్లింపుల్లో జాప్యం లేకుండా చూడాలని, హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డుకు ఒకే నంబరు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. హైదరాబాద్ – అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవేకు అనుమతులు ఇవ్వాలన్నారు. రహదారుల నిర్మాణానికి అవసరమైన అటవీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణ, పరిహారం చెల్లింపుల విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని, అదే సమయంలో పనులలో జాప్యం లేకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఎన్‌హెచ్ఏఐ, ఎన్‌హెచ్, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ, ఆర్అండ్‌బీ, అటవీ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.జాతీయ రహదారుల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలపై సీఎం ఆరా తీశారు. ముఖ్యంగా చిన్న కారణాలతో ప్రాజెక్టుల పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి, బాధితులకు తక్షణమే పరిహారం అందేలా చూడాలని సంబంధిత జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. భూసేకరణ, పరిహారం పంపిణీలో అక్టోబరు నెలాఖరు వరకు గడువు విధించారు. ఈ విషయంలో అలసత్వం వహించే అధికారులు, కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణంలో కేంద్రం కొత్త సమస్యలు సృష్టిస్తోందని ముఖ్యమంత్రి ఎన్‌హెచ్ఏఐ అధికారులను ప్రశ్నించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాలను వేర్వేరు ప్రాజెక్టులుగా చూడకుండా.. ఒకే ప్రాజెక్టుగా పరిగణించి ఒకే నంబరు కేటాయించాలని ఆయన కోరారు. ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌కు తక్షణమే ఆమోదం తెలిపి, ఏకకాలంలో రెండు భాగాల పనులు ప్రారంభించాలని సూచించారు.హైదరాబాద్ – అమరావతి – మచిలీపట్నం 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ ప్రాజెక్టుతో హైదరాబాద్– విజయవాడ మధ్య దూరం 70 కిలోమీటర్లు తగ్గుతుందని, ఇది అత్యంత రద్దీ, ఆదాయం తెచ్చిపెట్టే ప్రాజెక్టు అవుతుందని వివరించారు. ఈ హైవేకు సమాంతరంగా రైలు మార్గాన్ని కూడా నిర్మించాలని కోరారు. బెంగళూరు – శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ – అమరావతి మధ్య రైలు మార్గం అవసరాన్ని అధికారులకు వివరించారు.అంతేకాకుండా హైదరాబాద్–శ్రీశైలం మార్గంలో రావిర్యాల – మన్ననూరు ఎలివేటెడ్ కారిడార్‌కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరారు. శ్రీశైలం దేవాలయం, రిజర్వాయర్, టైగర్ ఫారెస్ట్ కారణంగా ఈ మార్గం నిత్యం రద్దీగా ఉంటుందని వివరించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ శాఖల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపై కూడా సీఎం సమీక్షించారు. అవసరమైన చోట ప్రత్యామ్నాయ భూమిని అటవీ పెంపకానికి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, భూపేందర్ యాదవ్‌తో స్వయంగా చర్చిస్తానని చెప్పారు.హైదరాబాద్ – మన్నెగూడ మార్గంలో మర్రి చెట్ల తొలగింపునకు సంబంధించిన ఎన్జీటీ కేసును పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో కొత్తగా 10 బస్ డిపోలు.. 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు: సజ్జనార్




హైదరాబాద్: హైదరాబాద్‌లో కాలుష్యాన్ని తగ్గించి, ప్రజా రవాణాను మెరుగుపరచడానికి టీజీఎస్ఆర్టీసీ వచ్చే రెండేళ్లలో 2,800 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనుంది. నగరంలో ఎలక్ట్రిక్ బస్సులకు ఛార్జింగ్ సౌకర్యాల కోసం కొత్త డిపోలు, ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. పండుగల సమయంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హైదరాబాద్ నగరంలో కాలుష్యం తగ్గించడానికి, ప్రజా రవాణాను మెరుగుపరచడానికి ఒక విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పలు డిపోల పరిధిలో కొత్త ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు పెడుతున్నాయి. పర్యావరణహితంతో పాటుగా.. డీజిల్ బస్సులతో పోల్చితే ఖర్చు తక్కువగా ఉండటంతో ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నారు. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ప్రకటించారు. దీంతో రాజధానిలో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే నడవనున్నాయి. కేవలం బస్సులు ప్రవేశపెట్టడమే కాకుండా.. వాటికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై కూడా ఆర్టీసీ దృష్టి పెట్టింది.ప్రస్తుతం ఆరు డిపోల్లో ఎలక్ట్రిక్ బస్సుల ఛార్జింగ్ కేంద్రాలు ఉండగా.. త్వరలో మరో 9 డిపోల్లో ఫాస్ట్ ఛార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా నగరం అంతటా రవాణాను మెరుగుపరచడానికి కొత్తగా 10 డిపోలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ప్రణాళికలు వేసింది. ఈ కొత్త డిపోల్లో కూడా ఎలక్ట్రిక్ ఛార్జింగ్ కేంద్రాలను నెలకొల్పనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం నుంచి స్థలం కోసం అన్వేషణ జరుగుతోందని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు.హైదరాబాద్‌లో పాత గౌలిగూడ బస్టాండ్‌ను తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని ఆర్టీసీ యోచిస్తోంది. దీనిని కేవలం బస్టాండ్ గానే కాకుండా.. ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఒక పెద్ద ఛార్జింగ్ స్టేషన్‌గా మార్చాలని చూస్తోంది. ఈ నిర్ణయం వల్ల నగరంలో రవాణాకు మరింత సౌలభ్యం ఏర్పడనుందని ఎండీ సజ్జనార్ తెలిపారు. బతుకమ్మ, దసరా పండుగలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 7,754 బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు.హైదరాబాద్ నగరం నుంచి సొంతూళ్లకు వెళ్లేవారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది కాబట్టి.. వారికి సురక్షితమైన ప్రయాణ సేవలు అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ ప్రయాణికులు తిరుగు ప్రయాణంలో కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందిస్తామని సజ్జనార్ హామీ ఇచ్చారు.

# How Much Will Karnataka Consumers Save on Ghee, Milk, and Paneer After GST Reduction




The central government has recently reduced the GST rate on food products from 12% to 5%. This decision has led to a decrease in prices for various products under the Nandini brand by the Karnataka Milk Federation (KMF). The new rates are effective immediately, making dairy products more affordable for consumers.Nandini, a dominant player in Karnataka's dairy market, is directly benefiting consumers with this change. Some items like paneer and Good Life milk have been exempted from GST altogether, leading to further savings. The revised prices were finalised during a meeting held by KMF officials on Friday.The government's move aims to protect consumer interests by lowering taxes on essential goods. Previously taxed at 12%, these products now attract only 5% GST. This reduction eases the burden on producers and distributors, ultimately benefiting consumers.

# VP Radhakrishnan Highlights PM Modi's Global Friendships, India's Development Vision



Vice President CP Radhakrishnan, speaking at his first public event since taking office, highlighted Prime Minister Narendra Modi's relationships with world leaders, including Donald Trump, Vladimir Putin, and Xi Jinping. He expressed optimism about improving India-US ties despite high trade tariffs imposed by the Trump administration.Radhakrishnan praised Modi's international rapport, stating, "Modi is a great friend of Putin. He is a great friend of Trump. At the same time, Xi Jinping, despite international political differences, is a good friend of Modi." He suggested these connections could help India achieve goals previously considered unattain able.The Vice President also released four books compiling selected speeches by PM Modi on Sabka Saath, Sabka Vikas (inclusive development), delivered between 2022 and 2024, offering insight into Modi's leadership style and understanding of public sentiment.Radhakrishnan emphasized India's pursuit of global power through welfare rather than dominance, asserting, "India has shown that our aspiration of becoming a global power is not driven by dominance, but by the idea of global welfare." He stressed that no nation should dictate terms to poorer countries.Echoing similar concerns, Rajya Sabha deputy chairman Harivansh highlighted India's dependence on other nations, particularly following the US's $100,000 H-1B visa fee impacting Indian professionals in the high-tech sector.Information and Broadcasting Minister Ashwani Vaishnaw lauded Modi's achievements: "There are more toilets in India than the population of Japan; 800 million people receive ration without hindrance; we are running the world's largest food security progra m."Radhakrishnan assumed office after defeating Opposition candidate B Sudershan Reddy on September 9 and took oath on September 12, succeeding Jagdeep Dhankhar following his mid-term resignation due to health issues.

# Khyber Valley Bombing by Pakistan Air Force Leaves 30 Dead: Report

In a tragic incident, airstrikes in Khyber Pakhtunkhwa's Tirah Valley have resulted in the deaths of at least 30 individuals, primarily civilians. The Pakistan military targeted TTP hideouts on Monday, as reported by CNN News18. Videos circulating on social media depict women and children among the casualties, highlighting the devastating impact on non-combatants.Rescue operations are ongoing, and there is concern that the number of fatalities may increase. The shared videos also show injured children lying on makeshift beds while locals assess the extent of the damage. The situation remains dire as efforts continue to provide aid to those affected.Tirah Valley, where this incident occurred, is strategically positioned between Khyber Pass and Khanki Valley. It lies along the border between Pakistan and Afghanistan, an area often marked by conflict due to its proximity to militant strongholds.Reports confirm that women and children are among those who have suffered casualties in this attack. The community is grappling with the aftermath as they attempt to cope with the loss and destruction caused by these airstrikes.

# Siddaramaiah Addresses Unruly Audience at Mysuru Dasara Inauguration

Karnataka Chief Minister Siddarama iah expressed his frustration during the Mysuru Dasara festival's inauguration. While addressing the crowd, he pointed at some attendees, criticising them for their disruptive behaviour. The Chief Minister was heard saying in Kannada, "Can't you sit for a little while? Sit down. Who is that? If I tell you once, don't you understand? Why did you even come here? You should have stayed at home."The Mysuru Dasara festival, known as 'Nada Habba' or the state festival, began with great enthusiasm in the city and its palaces. This year's celebrations were inaugurated by Banu Mushtaq, an International Booker Prize-winning author. Mushtaq initiated the 11-day event during the auspicious "Vrushchika Lagna" by showering flowers on Goddess Chamundeshwari's idol at Chamundi Hills' temple.During the ceremony, priests chanted Vedic hymns as part of the rituals. Siddaramaiah later defended his government's choice to invite Mushtaq as the chief guest. He stated that most people in Karnataka supported this decision, which brought honour to the state. "Dasara is not a festival of any one religion or caste; it is a festival of all," Siddaramaiah emphasised.The Chief Minister further instructed police officers present not to allow those unruly audience members to leave. He questioned their attendance if they couldn't remain seated for half an hour or an hour. The incident highlighted Siddaramaiah's commitment to maintaining decorum during such significant events.The Mysuru Dasara festival, also referred to as Sharan Navaratri, will continue for 11 days. It offers a vibrant display of Karnataka's rich culture and traditions while providing a glimpse into its royal heritage. The event holds immense cultural significance and attracts numerous visitors each



year.Siddaramaiah reiterated that Dasara is a celebration for everyone in Karnataka, transcending religious and caste boundaries. His remarks underscored the inclusive nature of the festival and its importance as a unifying event for the people of Karnataka.The Chief Minister's actions during the inauguration reflect his dedication to ensuring that such cultural events are conducted with respect and orderliness. As the festivities progress, attendees can look forward to experiencing Karnataka's diverse cultural offerings and historical splendour.

# Zubeen Garg Cremation: Assam Bids Emotional Farewell to Singer As Last Rites Begin In Kamarkuchi

Popular singer Zubeen Garg's body was taken to Kamarkuchi on the outskirts of Assam's Guwahati, where he would be cremated with full state honours on Tuesday in the presence of his family, well-wishers and prominent personalities. His body was placed on a podium, next to the platform where his last rites would be performed. The funeral pyre has been constructed on the platform, covered in a white canopy and decorated with flowers all around it. Vedic hymns were chanted by priests at the cremation site since early morning. A team of Assam police personnel were the pallbearers of the casket, carrying Zubeen's body.A gun salute was given to Zubeen by the Assam Police personnel before his body was taken to the platform, where his last rites would be performed.Zubeen Garg Funeral Father Pays Final Tribute Amid Massive Homage in Guwahati A large number of people gathered around the cremation site, including those on the hills surrounding the place, and slogans like 'Long Live Zubeen', 'Jai Zubeen da' reverberated in the area. People were seen singing a song 'Mayabini Ratir buku', which Garg had said many times that this should be sung at his



funeral.The singer's 85-year-old father took a poignant lead in paying tribute, followed by his wife Garima Saikia and other family members in separate vehicles. The procession also carried a huge black-and-white portrait of Zubeen Garg on the flower-bedecked ambulance transporting his body, draped in the traditional Assamese 'gamosa'.The ceremony highlighted a grieving family coping with loss, as this tragedy comes after the family endured previous losses - first his wife, then his daughter, and now Zubeen himself.Union Mini sters Sarbananda Sonowal, Kiren Rijiju and Pabitra Margherita, along with Assam Chief Minister Himanta Biswa Sarma, assembly speaker Biswajit Daimary and several cabinet ministers and senior government officials, also laid floral wreaths on the singer's coffin. Sonowal, Margherita, the chief minister and leader of the opposition, Debabrata Saikia, went down on their knees to pay tributes to the singer. His final journey to the cremation ground had begun from the Arjun Bhogeswar Baruah Sports Complex in Guwahati, where his body was brought after the second post-mortem examination at the Gauhati Medical College Hospital.Zubeen Garg will be cremated at Kamar kuchi NC village, approximately 20 km from the sports complex. The state government has ensured that the singer receives full state honours, reflecting his immense impact on Assamese culture and music.The procession was marked by solemnity and respect, as well as emotional scenes from fans and family members alike. Authorities maintained order while allowing thousands of admirers to participate in the final journey.Zubeen Garg's contributions to music, cinema, and cultural preservation have left an indelible mark on Assam and India. His songs, performances, and charismatic persona won him millions of fans, and his legacy will continue to influence future generations.

# Why Pakistan Players Triggered India?

The high intense clash between India and Pakistan happened at the famous Dubai international Stadium last night, and it was a rollicking affair from start to finish.Incidentally, there were multiple occasions when Pakistani players, including Shaheen Afridi, Harris Rauf, Farhan and others tried to trigger the Indian players and fans with their problematic gestures.Afridi tried to trigger Indian openers Shubman Gill and Abhishek Sharma while bowling in the second innings and he got recommended shortly after Indian players, humbled him on the ground.This was followed by a pathetic gesture by Farhan, who tried to provoke the crowds by using AK-47 gesture. This was a provocative attempt to trigger the Indian fandom, but he got it back as a fan lambasted him.Then there was this incident where Harris Rauf tried to irk the crowds by signalling a flight collapse gesture. And again, Indian fans in the stadium, gave it back to him as they tormented him for the entirety of the game last night.The most important thing here is that India absolutely decimated Pakistan with an all-rounder performance, and the Pakistani site was of no match to the Indian team. The game was comprehensively completed by India. Pakistan was left humiliated for the nth time.But Cricket is a gentleman sport and better behaviour is expected from Pakistan, but at the end of the day, the country is never really big on conduct and skill.

# Jacqueline Fernandez Faces Setback, Supreme Court Rejects ED Petition



Bollywood actress Jacqueline Fernandez, known for special songs and good roles at the beginning of her career, faced a major legal hurdle as the Supreme Court refused to quash the Rs 215 crore ED case against her, upholding the Delhi High Court's earlier orders.The case, filed under the Prevention of Money Laundering Act (PMLA), involves alleged conman Sukesh Chandrashekhar. The Enforcement Directorate claims Jacqueline accepted luxury gifts, jewellery, clothes, and vehicles worth over Rs 7 crore, despite knowing his criminal background. The agency also alleges she deleted data from her phone after Sukesh's arrest and initially concealed details of her transactions. Jacqueline has contested the charges, insisting she was unaware of Sukesh's alleged illegal activities. The Supreme Court bench, including Justices Dipankar Datta and Augustine George Masih, dismissed her plea, stating that allegations must be accepted at this stage and innocence cannot be assumed before the trial. The court emphasized that judicial processes rely on evidence and hearings, giving Jacqueline the chance to present her defense later during the trial while the case continues.The Delhi High Court previously turned down a similar request in July 2025, stating that offering relief before formal charges are established would be too early and might mislead the criminal justice system .Despite this difficulty, Jacqueline's situation remains under heavy public and media attention. Supporters and people within the industry are closely following her case, hoping to see how she handles this challenge. As the legal battle continues, her story is one of the most prominent cases in recent times, and her ability to persist shows her strength and determination.

# H-1B Fiasco: Big Changes Happening Already?

The Donald Trump administration has started the H1B visa fee change policy and it is bringing about a lot of changes already. Indian IT companies are changing the way they work in the United States.According to Nasscom, these firms are now investing over $1 billion in local hiring and training American workers. This shift comes as U.S. policies on foreign work visas, especially H-1B, are becoming more expensive and restrictive.In 2015, leading Indian IT firms received about 14,792 H-1B visas. By 2024, that number dropped to 10,162. Today, H-1B holders make up less than 1% of the total employees in the top ten Indian IT companies in the U.S. This shows a steady decline in dependence on foreign workers.From 2026, the U.S. will impose a $100,000 fee on each new H-1B visa petition. While this does not affect current H-1B holders, it will heavily increase costs for new applications. To prepare for this, Indian IT companies are strengthening their U.S. workforce through local hiring and upskilling programs.Nasscom says this move not only helps companies adjust to new visa rules but also supports U.S. innovation and competitiveness. By hiring locally, companies can build stronger community ties and reduce risks from sudden policy changes.This trend marks a new phase for Indian IT firms less reliance on visas, more focus on developing talent within the U.S.

# 47 Yrs Of Chiranjeevi: DCM Kalyan Shares Story!

On the occasion of Megastar Chiranjeevi completing 47 years in the film industry after his debut film Praanam Khareedu, his brother and the deputy CM of AP, Pawan Kalyan had a stroke from the past to share.Kalyan noted he still vividly remembers when 'Peddha Annaya' acted as the hero in the film 'Praanam Khareedhu'. We were in Nellore at that time, and I was still in school. We went to Kanakamahal Theater, and the elation I felt that day is beyond words.In his 47 year film journey, it is truly inspiring to see how he has grown by leaps and bounds in every aspect, yet has




remained humble at heart, never losing his healing and helping nature, he said.Kalyan further blessed Chiranjeevi as he said "May Durga Maa bless him with a long life filled with success, health, and prosperity. And also , we wish to continue seeing him in many more versatile roles in the years to come. For him, there is no such thing as retirement, unless he chooses it. And knowing him, he never does..A fighter by birth.. my Peddha Annaya who will be affectionately called as Shankar babu aka ' Mega Star Chiranjeevi, he concluded. He evidently had a note of thanks to the beloved megastar on the occasion.This heartfelt note from Kalyan to his elder brother Chiranjeevi is now going viral on social media and understandably so as well.

# Caste name on bike? Get ready for big fines!




It is a common practice in India for vehicle users to have the caste names printed on their vehicles. But this isn't going to be an economically feasible option in Uttar Pradesh henceforth as the CM of the state Yogi Adityanath is going to crack down on the same.The Uttar Pradesh government has started a strict action against vehicles showing caste or religion through stickers, writings, or signs.In a 10-day drive, traffic police in districts like Noida, Ghaziabad, and Gautam Buddh Nagar issued more than 2,300 challans (fines). Many cars were found carrying words like "Yadav," "Thakur," "Jaat," or other caste iden tities.According to the rules, only the registration number is allowed on the number plate. If someone writes caste names or slogans there, they must pay a fine of ?5,000. If caste-based stickers or writings are placed on other parts of the car, the fine is ?1,000. Officials also said that repeat violations can lead to vehicles being seized.This action follows an Allahabad High Court order which said caste should not be mentioned in police records such as FIRs, arrest forms, or recovery memos. The court also asked for removal of caste displays from vehicles, calling such glorification "anti-national" and harmful to equality.The government's step is meant to stop identity-based divisions in society and to promote constitutional values of equality and secularism. Authorities have warned that the drive will continue, and violators will face strict punishment.

# Frank Talk: H-1B Visa Is A Lakshmi Visa!

The H-1B visa is one of the most sought after visas in the globe as it grants work permit to the international folk in the U.S. The value of the US dollar is not a mystery. The strength of America comes from innovation and research.Almost every major industry in the US technology, pharma, aerospace, finance, and artificial intelligence runs because of new ideas and inventions. Innovation is the foundation of its growth.China, on the other hand, has grown mainly by copying and manufacturing at a large scale. They are very fast in production but weak in creating something original. That is why China is often called a "copy master."India's strength lies in service. Indian engineers, programmers, and professionals are the backbone of many American companies. Without Indian talent, US companies would find it hard





to keep up with global demand.When it comes to China, language becomes a big barrier. Many Indians cannot easily settle or work there because of communication issues.

If we compare incomes, the difference becomes clear.

United States – Per Capita Income
Nominal GDP per capita: around $85,000
PPP per capita: around $85,000–87,000
This shows high productivity, advanced industries, and strong wages.
China – Per Capita Income
Nominal GDP per capita: around $13,700
PPP per capita: around $23,000–25,000
This is rising but still far behind the US. The gap reduces when cost of living is considered, but China is not close to America yet.This is why the H1B visa is still called a "Lakshmi Visa." Even if it costs $100,000, people are ready to try for it. Other visas cannot give the same value.







# అభిషేక్- గిల్ పై యోగరాజ్ సింగ్ సంచలనం!



ఆసియా కప్ 2025లో భాగంగా భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో యువ ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ అద్భుతమైన బ్యాటింగ్‌తో పాకిస్తాన్‌ను చిత్తుగా ఓడించారు. ఈ మ్యాచ్ అనంతరం మాజీ క్రికెటర్ యోగరాజ్ సింగ్ వారిద్దరి ప్రదర్శనపై ప్రశంసల వర్షం కురిపించారు.అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం ఉన్న ఫామ్‌ను చూస్తుంటే వారికి 250 పరుగుల లక్ష్యం ఇచ్చినా దాన్ని ఛేదించగలరని యోగరాజ్ సింగ్ అభిప్రాయపడ్డారు. అయితే దీని కోసం వారు కనీసం 15 ఓవర్ల వరకు క్రీజులో నిలబడాలని ఆయన సూచించారు. "అభిషేక్ 12-15 ఓవర్ల వరకు ఆడాలని నేను కోరుకుంటున్నాను. జట్టు చాలా వరకు వీరిద్దరిపైనే ఆధారపడుతోంది." అని యోగరాజ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్తాన్‌పై జరిగిన మ్యాచ్‌లో ఈ ఇద్దరూ కలిసి 105 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అందులో అభిషేక్ శర్మ 74 పరుగులు, శుభ్‌మన్ గిల్ 47 పరుగులు చేశారు.అదే సమయంలో శుభ్‌మన్ గిల్ తన తప్పుల నుంచి నేర్చుకోవాలని యోగరాజ్ సింగ్ సలహా ఇచ్చారు. "శుభ్‌మన్ గిల్ ఒకే రకమైన బంతికి రెండుసార్లు బౌల్డ్ అయ్యాడు. అతడు ఈ విషయంలో మెరుగుపడాలి. మీరు ఎంత గొప్ప ఆటగాడు అయినా సరే, ఆట కంటే గొప్పవారు కాదు. ఆటగాళ్లు ఎప్పుడూ విద్యార్థిలా ఉండాలి" అని ఆయన సూచించారు.యువరాజ్ సింగ్ తండ్రి అయిన యోగరాజ్, అభిషేక్ శర్మ గురించి ఒక గొప్ప జోస్యం చెప్పారు. "అభిషేక్ శర్మ 20 ఓవర్ల పాటు క్రీజులో నిలబడితే, అతడు కచ్చితంగా 200 పరుగులు సాధించగలడు" అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే కపిల్ దేవ్ లాంటి దిగ్గజాలు యువ ఆటగాళ్లను తయారు చేయాలని యోగరాజ్ సింగ్ సూచించారు. "కపిల్ దేవ్ నా చిన్ననాటి స్నేహితుడు. అతడు గొప్ప క్రికెటర్. అతడికి క్రికెట్ గురించి చాలా తెలుసు. అతడి లాంటి దిగ్గజాలు కనీసం ఒకరిద్దరు ఆటగాళ్లను తయారు చేయాలి" అని యోగరాజ్ సింగ్ అన్నారు.

# ద్రవిడ్ కొడుకును ఔట్ చేసిన సచిన్ కొడుకు!



భారత క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూ ల్కర్, రాహుల్ ద్రవిడ్ సహచరు లుగా టీమిండియాకు ప్రాతినిథ్యం వహిస్తే.. తాజాగా వారి వారుసులు ప్రత్యర్థులుగా తలపడ్డారు. కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగు తున్న కె తిమ్మప్పయ్య మెమోరియల్ టోర్నమెంట్‌లో రాహుల్ ద్రవిడ్ కుమారుడు సమిత్ ద్రవిడ్‌ను అర్జున్ టెండూల్కర్ ఔట్ చేశాడు. ఈ మ్యాచ్‌లో సమిత్ ద్రవిడ్ 26 బంతుల్లో 9 పరుగులు చేశాడు. రెండు బౌండరీలు బాది క్రీజులో సెట్ అయిన సమిత్ ద్రవిడ్‌ను సచిన్ కొడకు పెవిలియన్ చేర్చాడు. అర్జున్ టెండూల్కర్ బౌలింగ్‌లోనే సమిత్ ద్రవిడ్ క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు.ఈ టోర్నీలో కర్ణాటక టాప్ ప్లేయర్లు అయిన కరుణ్ నాయర్, ప్రసిధ్ కృష్ణలు కూడా ఆడుతున్నారు. ఈ ఇద్దరూ ఇటీవలే ముగిసిన ఇంగ్లండ్ పర్యటనలో భారత జట్టు తరఫున బరిలోకి దిగారు. రంజీ ట్రోఫీ 2025-26 టోర్నీకి వార్మప్‌గా ఈ టోర్నీని ఆటగాళ్లు ఉపయోగించుకోనున్నారు.దేశవాళీ క్రికెట్‌లో గోవాకు ఆడుతున్న అర్జున్ టెండూల్కర్.. తన ఆటను మెరుగుపర్చుకునేందుకు కష్టపడుతున్నాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు ఆడుతున్నా.. అతనికి తుది జట్టులో అవకాశాలు దక్కడం లేదు. ఈ క్రమంలోనే అప్‌కమింగ్ రంజీ ట్రోఫీ కోసం అర్జున్ సిద్ధమవుతున్నాడు. ఈ క్రమంలోనే లోకల్ టోర్నీలు ఆడుతున్నాడు. రంజీ ట్రోఫీలో మెరుగైన ప్రదర్శన చేసి కెరీర్‌లో మరింత ముందడుగు వేయాలనే లక్ష్యంతో సాగుతున్నాడు. సమిత్ ద్రవిడ్, అర్జున్ టెండూల్కర్ పోరును ఫ్యాన్స్ ఆస్వాదిస్తున్నారు.అర్జున్ టెండూల్కర్ త్వరలోనే ఓ ఇంటివాడు కానున్నాడు. ముంబైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రవి ఘాయ్ మనువరాలు సానియా చందోక్‌ను వివాహం చేసుకోబోతున్నాడు. ఇప్పటికే అర్జున్ టెండూల్కర్, సానియా చందోక్‌కు సీక్రెట్‌గా నిశ్చితార్థం జరిగింది. ఈ విషయాన్ని సచిన్ టెండూల్కర్ కూడా ధృవీకరించాడు.అయితే సానియా చందోక్.. అర్జున్ టెండూల్కర్ సోదరి సారా టెండూల్కర్‌కు క్లోజ్ ఫ్రెండ్. సారా ద్వారానే సానియా అర్జున్‌కు పరిచమైంది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఈ విషయం ఇరు కుటుంబాలకు తెలియడంతో వివాహం జరిపించేందుకు సిద్ధమయ్యారు. అయితే అర్జున్-సానియా ప్రేమ వ్యవహారం గురించి తెలియగానే సచిన్ టెండూల్కర్ షాక్‌కు గురయ్యారంట. ఏమాత్రం సందేహం రాకుండా అర్జున్ టెండూల్కర్ ప్రేమాయణం నడిపించాడంట. తన సోదరి సారా టెండూల్కర్‌కు కూడా తెలియకుండా మనోడు సానియాను బుట్టలో వేసుకున్నాడట. చాలా రోజులుగా ఈ ఇద్దరు ప్రేమించుకుంటున్నా.. సచిన్ ఫ్యామిలీ కనిపెట్టలేకపోయిందంట.

# నానితో కలిసి రాలేదు పీకేతోనైనా కలిసొస్తుందా?




కన్నడ బ్యూటీ ప్రియాంక మోహన్ నాని హీరోగా నటించిన గ్యాంగ్ లీడర్ తో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అప్పటికి కన్నడలో ఒక్క సినిమానే చేసింది. అయినా నాని టీమ్ అందం, అభినయం గల నాయిక కావడంతో మరో ఆలోచన లేకుండా ఎంపిక చేసారు. ఈ సినిమా కమర్శియల్ గా సక్సెస్ కానప్పటికీ నటిగా ఓ ఐడెంటిటీని తెచ్చిపెట్టింది. అటుపై శర్వానంద్ కు జోడీగా శ్రీకారంలో ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా కూడా అమ్మడిని నిరాశ పరిచింది. దీంతో టాలీవుడ్ లో మళ్లీ ఛాన్స్ రావడానికి మూడేళ్లు పట్టింది. మధ్యలో తమిళ్ లో కొన్ని సినిమాలు చేసింది.అటుపై మళ్లీ ప్రియాంక మోహన్ బాధ్యత నానినే తీసుకున్నాడు. %-%సరిపోదా శనివారం%-%లో హీరోయిన్ గా అవకాశం ఇచ్చాడు. ఈ సినిమా మాత్రం మంచి విజయం సాధించింది. కానీ వెంటనే అవకాశాలు అందుకోవడంలో మాత్రం మళ్లీ విఫలమైంది. సరిగ్గా అదే సమయంలో ఓజీ సినిమాకు సుజిత్ హీరోయిన్ గా ఛాన్స్ ఇచ్చాడు. పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తోన్న చిత్రమిది. ఈ సినిమాపై అంచనాలు ఎలా ఉన్నాయి? అన్నది చెప్పాల్సిన పనిలేదు. పవన్ కూడా చాలా ఆశలు పెట్టుకున్న ప్రాజెక్ట్ ఇది. అన్ని వైఫల్యాలకు ఓజీ సక్సెస్ ఒక్కటే సమాధానం చెబుతుందని నమ్ముతున్నారు.అటు ప్రియాంక ఆశలన్నీ కూడా ఇదే ప్రాజెక్ట్ పై ఉన్నాయి. ఈ సినిమా విజయంతో బిజీ నటిగా మారాలని ఆశీస్తుం ది. ప్రియాంక గురించి పీకే ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ప్రత్యేకంగా మాట్లాడిన సంగతి తెలిసిందే. ప్రతిభావం తురాలని.. మంచి పాత్రతో ప్రేక్షకుల్ని అలరిస్తుందన్నారు. ఇండస్ట్రీలో మంచి భవిష్యత్ ఉంటుందని ఆకాంక్షించారు. మరేం జరుగుతుందన్నది చూడాలి. అయితే ఇక్కడే ఓ వార్త కూడా తెరపైకి వస్తోంది. పవన్ కళ్యాణ్ తో హీరోయిన్ గా నటించిన భామలు పెద్దగా సక్సెస్ అవ్వలేదనే విమర్శ చాలా కాలంగా ఉంది.ప్రత్యేకించి డెబ్యూ చిత్రాలు ఆయనతో చేస్తే కెరీర్ స్లోగా ఉంటుందనే వాదన ఇండస్ట్రీలో వినిపిస్తుంటుంది. ఆయన సరసన నటించిన వారు అతికొద్ది మంది మాత్రమే సక్సెస్ అయ్యారని అంటారు. పవన్ సరసన ఏ హీరోయిన్ ఎంపికైనా రిలీజ్ సమయంలో ఈ విమర్శ తెరపైకి వస్తుంటుంది. మరి ఆ విమర్శను ఓజీతో తుడిచి పెట్టేస్తారేమో చూడాలి. ఓజీ విజయం అనంతరం ప్రియాంక మోహన్ ఓ నాలుగైదు కొత్త ప్రాజెక్ట్ లకు సైన్ చేస్తే ఆ విమర్శ గంగలో కలిసినట్లే.

# ప్రభాస్‌ను నిందిస్తే ఎలా?



ఇండస్ట్రీలో బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణె పేరు హాట్ టాపిక్ అయ్యింది. కల్కి 2 సినిమా నుంచి ఆమెను తీసివేయడం సోషల్ మీడియాలో ఇప్పటికీ చర్చనీయంగానే ఉంది. కల్కి తొలి భాగంలో దీపిక పోషించిన సుమతి పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. అంతేకాదు రెండో భాగంలో ఆ పాత్ర అత్యంత కీలకం కానుంది. ఈ నేపథ్యంలో దీపికను తీసివేయడం పెద్ద అనుమానాలకే దారి తీసింది.తక్కువ వ్యవధిలోనే టాలీవుడ్ లో ఆమె రెండు భారీ ప్రాజెక్ట్ లు కోల్పోయింది. తొలుత సందీప్ రెడ్డి- ప్రభాస్ కాంబో స్పిరిట్, ఆ తర్వాత కల్కి సినిమాల అవకాశాలను కోల్పోయింది. ఈ రెండూ కూడా ప్రభాస్ సినిమాలే కావడం గమనార్హం. అయితే ఈ వ్యవహారంపై దీపిక సైలెంట్ గానే ఉన్నప్పటికీ.. ఆమె ఫ్యాన్స్, పీఆర్ టీమ్ మాత్రం తమతమ అభిప్రాయాలను సోషల్ మీడియాలో వెల్లడిస్తూనే ఉన్నారు.ఈ పరిస్థితికి కారణం ప్రభాసే అంటూ కొందమంది దీపిక ఫ్యాన్స్ ఆరోపణలు చేస్తున్నారు. తొలుత స్పిరిట్, ఇప్పుడు కల్కి ప్రాజెక్ట్ ల నుంచి దీపికను తప్పించడానికి ముఖ్య కారణం ప్రభాసే అని విమర్శిస్తున్నారు. ఒకవేళ ఈ వ్యవహారంలో ప్రభాస్ గనుక ఎంటర్ అయి ఉంటే.. దీపికను తప్పించేందుకు డైరెక్టర్లు, నిర్మాతలు ధైర్యం చేసేవారు కాదని వారి వాదన. ఆమెపై నెగిటివిటి జరగడానికి ఇన్ డైరెక్ట్ గా ప్రభాసే కారణం అని అంటున్నారు.కానీ, దీపికను తప్పించడంలో ప్రభాస్ పాత్ర ఉంది అనేది అర్థం లేని వాదని అని తెలుస్తోంది. ఎందుకంటే తన సినిమాల్లో ప్రభాస్ ఏనాడూ కాస్టింగ్ విషయంలో జోక్యం చేసుకోరట. ఈ వ్యవహారాల్లోకి తాను అస్సలు ఎంటర్ ఫియర్ కారని, నటీనటుల విషయంలో పూర్తి ఛాయిస్ డైరెక్టర్, ప్రొడ్యూసర్లపైనే వదిలేస్తారని ఇండస్ట్రీ వర్గాల్లో చెబుతున్న మాట. అందుకే ఈ విషయంలో ప్రభాస్ ను బ్లేమ్ చేయాలనుకుంటే అది దీపికకే రివర్స్ లో బూమరంగ్ అయ్యే అవకాశాలు లేకపోలేదు.ఇక దీపికను తప్పించడంతో ఆ పాత్రను ఎవరు చేస్తారనేది ఆసక్తిగా మారింది. కీలకమైన ఆ క్యారెక్టర్ కోసం డైరెక్టర్ నాగ్ అశ్విన్ మళ్లీ బీ టౌన్ భామలను సంప్రదిస్తారా.. లేదా సౌత్ నుంచే ఇంకెవరికైనా అవకాశం ఇస్తారా అనేది వేచి చూడాలి. ఏదేమైనా క్యాస్టింగ్ విషయంలో వైజయంతి వాళ్ళు చాలా జాగ్రత్తగా ఉంటారు. బడ్జెట్ లెక్కల్లో కూడా ఎంతో అనుభవం ఉన్న అశ్వినీ దత్ రెమ్యునరేషన్స్ విషయంలో కూడా చాలానే ఆలోచిస్తారు. బహుశా దీపికా ఎక్కువ డిమాండ్ చేయడం వల్ల ఆమెను తప్పించి ఉండవచ్చు అనే కామెంట్స్ కూడా వస్తున్నాయి.

# సోషల్ మీడియా షేక్ చేస్తున్న రుక్మిణి..!



రుక్మిణి వసంత్ ప్రెజంట్ యూత్ ఆడియన్స్ కి ఒక క్రష్ గా మారింది. కన్నడలో సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు సప్త సాగరాలు దాటి సినిమాతో సౌత్ ఆడియన్స్ అందరికీ దగ్గరైంది. ఇప్పటికే తమిళ్ లో వరుస క్రేజీ ప్రాజెక్ట్ లు చేస్తున్న అమ్మడు మోస్ట్ హ్యాపెనింగ్ మూవీ కాంతారా ప్రీక్వెల్ లో ఛాన్స్ అందుకుంది. కాంతారా సినిమాకు ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే.. ఆ క్రేజ్ ని మరింత పెంచేలా రుక్మిణి తోడవుతుంది. కాంతారా ప్రీక్వెల్ లో రుక్మిణి వసంత్ కనకావతి రోల్ లో నటిస్తుంది. మహారాణి గెటప్ లో రుక్మిణి పోస్టర్ రిలీజ్ తోనే సూపర్ అనేశారు.ఇక కాంతారా ప్రీక్వెల్ ట్రైలర్ లేటెస్ట్ గా రిలీజ్ కాగా అందులో రుక్మిణి సీన్స్ అయితే వేరే లెవెల్ అనేలా ఉన్నాయి. రుక్మిణి వసంత్ కనకావతి రోల్ లో వారెవా అనిపించేసింది. అసలే యూత్ ఆడియన్స్ లో ఆమె క్రేజ్ ఒక రేంజ్ లో ఉండగా కాంతారా ట్రైలర్ లోనే రుక్మిణి వసంత్ సీన్స్ ఇంప్రెస్ చేశాయి. కాంతారా లో ఆమెను తీసుకోవడానికి రీజనే ఆమెకు ఉన్న ఈ పాపులారిటీ వర్క్ అవుట్ అవుతుందని. జస్ట్ ట్రైలర్ రిలీజ్ అయ్యింది అంతే అందులో ఆమె షాట్స్ ని ఫోటోల రూపంలో సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.ఈమధ్య కాలంలో ఏ హీరోయిన్ కి రాని క్రేజ్ రుక్మిణి వసంత్ కి వచ్చింది. ఆమె క్యూట్ లుక్స్ ఇప్పటికే ఎంతోమంది హృదయాలను కొల్లగొడుతుంటే కాంతారా లో యువరాణి పాత్రలో ఆమె క్రేజీగా అనిపిస్తుంది. కాంతారా ప్రీక్వెల్ లో మెయిన్ హైలెట్స్ చాలా ఉన్నా కూడా వాటిలో రుక్మిణి వసంత్ కూడా ఒకటిగా మారేలా ఉన్నాయి. కాంతారా ప్రీక్వెల్ లో రుక్మిణి వన్ ఆఫ్ ది ఎట్రాక్టింగ్ పాయింట్ గా మారింది.తెలుగులో కూడా రుక్మిణికి సూపర్ క్రేజ్ ఏర్పడింది. అందుకే అమ్మడిని ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ మూవీకి ఓకే చేశారు. ఆల్రెడీ కోలీవుడ్ లో అమ్మడు విజయ్ సేతుపతి, కార్తికేయతో నటించింది. అక్కడ కూడా స్టార్ లీగ్ లోకి వెళ్లింది రుక్మిణి.తప్పకుండా రుక్మిణి వసంత్ సౌత్ నెంబర్ 1 హీరోయిన్ గా సత్తా చాటే ఛాన్స్ ఉంది. కాంతారా ప్రీక్వెల్ క్లిక్ అయితే రుక్మిణి రేసులో మరింత దూసుకెళ్లే ఛాన్స్ ఉంటుంది. కన్నడ భామలకు టాలీవుడ్ లక్కీ అని తెలిసిందే. సో రష్మిక తర్వాత రుక్మిణి కూడా టాలీవుడ్ టాప్ లేపే రేంజ్ లో ఛాన్స్ లు అందుకునేలా ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM